మధ్యాహ్న భోజన కార్మికులకు పనికి తగిన వేతనం ఇవ్వాలి

జిల్లా ఉపాధ్యక్షురాలు దాసరి కళావతి

నవతెలంగాణ కొండపాక

మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు 2022 మార్చి 15న ముఖ్యమంత్రి అసెంబ్లీ సాక్షిగా వేతనాలు రూ.2 వేలు పెంచుతున్నట్లు ప్రకటించారు. వెంటనే అమలు జరపాలని కోరుతూ టోకెన్ సమ్మె సోమవారం రోజున కొండపాక ఎంఈఓ కార్యాలయం ముందు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షురాలు దాసరి కళావతి, జిల్లా కమిటీ సభ్యులు మండల కార్యదర్శి అమ్ముల బాల్ నర్సయ్య మాట్లాడుతూ జీవో నెంబర్ 8 ప్రకారం జీతం ఇవ్వాలని కోరారు. అసెంబ్లీలో ప్రకటించినా నేటికి చెల్లించలేదన్నారు. ఏరియర్స్‌తో సహా చెల్లించాలని కోరారు. అందుకు బడ్జెట్ కేటాయించాలని, పెండింగ్ లో ఉన్న బిల్లులను తక్షణమే ఇవ్వాలని, గుడ్లకు అదనంగా బడ్జెట్ కేటాయించాలని



ప్రభుత్వమే గుర్తింపు కార్డులు ఇవ్వాలని, కొత్త మెనూకు అదనంగా బడ్జెట్ కేటాయించి అందించాలని తెలిపారు. మధ్యాహ్న భోజన నిర్వహణను స్వచ్ఛంద సంస్థకు ఇవ్వకూడదన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెనూ చార్జీలను పెంచాలని, అక్రమ తొలగింపులు అరికట్టాలని, రాజకీయ వేదింపుల ఆపాలని, ప్రమాద బీమా, పీఎఫ్,ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, సమ్మెకు వెళ్లాలనుకుంటున్న కార్మికులపై ప్రభుత్వ అధికారుల ఒత్తిడి తగ్గించుకోవాలని డిమాండ్ చేశారు. జులై 12న కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరుగుతుందని, మధ్యాహ్న భోజన పథకా కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు కొమురవెల్లి కనకయ్య తాటోజు రవీంద్ర చారి మద్దతు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులు ముక్కెర బాల్ నర్సయ్య,బైరెడ్డి లీల, కొమ్ము పద్మ,దయ్యాల రేణుక,పిల్లి రేణుక,గజ్వేల్ ఎల్లవ్వ,జంజరపు ఎల్లవ్వ, రుద్రారం మల్లవ్వ,ఎల్ల గారి వనిత,గాలి శాంతవ్వ, మధ్యాహ్న భోజన కార్మికులు తదితరులు పాల్గొన్నారు

నవతెలంగాణ

మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

మంగళవారం 11 జులై 2023

కదంతొక్కిన అంగన్వాడీలు

- దద్దరిల్లిన కలెక్టరేట్లు • నల్ల వస్త్రాలు ధరించి వేలాదిగా తరలివచ్చిన టీచర్లు, హెల్పర్లు
- మండుటెండల్లో భారీ ర్యాలీ, ధర్నా • సంగారెడ్డి, మెదక్, సిద్దిపేటలో ఆందోళనలు
- అధికారులకు సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేత • మోడీ, కేసీఆర్ ఖబర్దార్: సీఐటీయూ నేతలు







నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

అంగన్వాడీలు కదం తొక్కారు. మండుటెం డల్ని సైతం లెక్కచేయకుండా భారీ ఊరేగింపుగా వచ్చారు. అంగన్వాడీల నినాదాల హెూరుతో కలెక్ట రేట్లు దద్దరిల్లాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఐసీడీ ఎస్ వ్యవస్థను నిర్వీర్యం చేయడాన్ని నిరసిస్తూ నల్ల వస్త్రాలు ధరించి ఎర్రజెండా చేతబూని కలెక్టరేట్లకు తరలివచ్చారు. సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట జిల్లా ల్లో వేలాది మంది అంగన్వాడీలు దండుగా కదిలా రు. సమస్యల్ని పరిష్కరించే వరకు తమ పోరాటం ఆగదని పాలకుల్ని హెచ్చరించారు. వేలాది మంది అంగన్వాడీలు తరలిరావంతో పరిస్థితి చేజారిపో తుందనే భయంతో పోలీసులు మూడు జిల్లాల్లోనూ కలెక్టరేట్ల గేట్లను బంద్ చేసి భారీగా మోహరిం చారు. గంటల తరబడిగా కలెక్టరేట్ల ఎదుట బైటాయించి నినాదాలు చేశారు. సీఐటీయూ, అంగన్వాడీ యూనియన్ నాయకులు మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ, రాష్ట్రంలోని కేసీఆర్ ఖబర్దార్... అంగన్వాడీల సమస్యల్ని పరిష్కరించకపోతే సమరశీలంగా ఉద్యమిస్తామని హెచ్చరించారు.

ఐసీడీఎస్ పరిరక్షణ కోసం...

ఐసీడీఎస్ పరిరక్షణ కోసం సమరశీల పోరాటాలు నిర్వహించాలని, అంగన్వాడీ ఉద్యోగులకు గ్రాట్యూ టీ చట్టం అమలు చేయాలని, కనీస వేతనం రూ.26 వేలకు పెంచాలని డిమాండ్ చేస్తూ సోమ వారం సీఐటీయూ ఆధ్వర్యంలో సంగారెడ్డిలోని ఐబీ నుండి కలెక్టరేట్ వరకు నల్ల దుస్తులు ధరించి ర్యాలీ నిర్వహించారు. అనంతరం కలెక్టర్ కార్యాల యం ముందు రెండు గంటల పాటు ధర్నా నిర్వ హించారు. అనంతరం అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి.సాయిలు మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి తొమ్మిది సంవత్సరాలవుతున్నా అంగన్వాడీ ఉద్యోగుల సమస్యల్లో ఏ ఒక్కటీ పరిష్కారం చేయలేదన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా ఉద్యోగుల జీతాలు పెంచలేదన్నారు. 2018లో టీచర్లకు రూ.1500, హెల్పర్లకు రూ.750, మినీ వర్కర్లకు రూ.1250 పెంచించారని గుర్తు చేశారు. బడ్జెట్ నుండి ఐసీడీఎస్‌కు 40 శాతం నిధులు తగ్గించారన్నారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వం ఆ వేతనాలు చెల్లించడం సాధ్యం కాదని చెబుతోందన్నారు. పక్క భవనాలు, పోషకాహారం, ఖాళీ పోస్టులు తదితర అన్ని సమస్యలు పరిష్కారం కాకుండా పెండింగ్లో ఉంటున్నాయన్నారు. అంగన్వాడీల సమస్యలను పరిష్కరించకుంటే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు మంగ యాదగిరి ప్రవీణ్ నాగేశ్వరరావు విద్యాసాగర్ చిరంజీవి బాబురావు ఏసు మని విజయ శోభ శోభ రజిత రజిని విజయ బాలమణి మంజుల ఏసుమని పాల్గొన్నారు.

సమ్మె బాటలో కార్మికులు ట్రాక్టర్ నడిపిన సర్పంచ్



నవ తెలంగాణ కొండపాక

గ్రామపంచాయతీ కార్మికులు సమ్మె బాట పట్టడంతో గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు నిలిచిపోయాయి. చెత్త సేకరణ సైతం ఆగిపోయింది. దీంతో కొండపాక మండలం దుద్దెడ గ్రామ సర్పంచ్ ఆరేపల్లి మహాదేవ్ గౌడ్ చెత్త సేకరణ ట్రాక్టర్ నడిపి డ్రైవర్‌గా మారాడు. గ్రామంలోని అన్ని వీధులు డాక్టర్ నడుపుతూ చెత్త సేకరణ చేసి డంపింగ్ యార్డ్‌కు తరలించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చెత్త సేకరణకు తానే స్వయంగా సర్పంచ్ తిరగడాన్ని ప్రజలు అభినందించారు.

సీజనల్ వ్యాధులపై జాగ్రత్తలు తీసుకోవాలి



నవ తెలంగాణ హుస్నాబాద్ రూరల్

పరిసరాల పరిశుభ్రతతో సీజనల్ వ్యాధుల బారిన పడ కుండా మనల్ని మనం కాపాడు కునేలా జాగ్రత్తలు తీసుకోవా లని హుస్నాబాద్ మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న అ న్నారు. సోమవారం హుస్నాబాద్ పట్టణంలోని 4,వ వార్డ్ లో కళాజాత ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలు, పరిశుభ్రత, పచ్చదనంపై పాటల రూపంలో వార్డులో ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అనిత,పట్టణ అధ్యక్షుడు ఎం డి అన్వర్ , యండి అయూబ్ కో ఆప్షన్ సభ్యులు, మెతుకు కొమరయ్య పాల్గొన్నారు.

తొలి ఆడబిడ్డకు రూ.5 వేల ఫిక్స్డ్ డిపాజిట్



నవ తెలంగాణ-దుబ్బాక

దుబ్బాక నియోజకవర్గ ప రిధిలోని ప్రతి పేద కుటుం బంలో పుట్టిన తొలి ఆడబి డ్డ(మొదటి సంతానం)కు రూ.5 వేల ఫిక్స్‌డ్ డిపాజిట్ రూపంలో అందిస్తామని కాంగ్రె స్ నియోజకవర్గ నాయకురాలు కత్తి కార్తీక గౌడ్ అన్నారు. సోమవారం దుబ్బాక పురపాలిక కేంద్రంలోని ఆమె క్యాంపు కార్యాలయంలో వారు మాట్లాడారు. పేదింట్లో ఆడపిల్ల బరువు కారాదని అందుకే తాను ఈ నెల 10 నుండి 'ఇందిరమ్మ తోబుట్టు' అన్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టానన్నారు. దీంతో దుబ్బాక నియోజకవర్గంలోని పేదింట పుట్టిన తొలి ఆడబిడ్డ (మొదటి సంతానం) కు ఈ ఫిక్స్ డిపాజిట్ ను వర్తింపజేయనున్నట్లు స్పష్టం చేశారు. ఆడబిడ్డ బర్త్ సర్టిఫికెట్ తోపాటు నామిని యొక్క ఆధార్ కార్డు,పాన్ కార్డు జిరాక్స్ లను దుబ్బాక లోని తమ కార్యాలయంలో అందజేయాలన్నారు. పేదల ఇంటి పెద్ద బిడ్డగా తాను అండగా నిలుస్తానన్నారు. ఈ సదావకాశాన్ని నియోజకవర్గ పరిధిలోని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని కోరారు.

యోగతో ఆరోగ్య సిద్దిపేట నిర్మిద్దాం



నవ తెలంగాణ - సిద్దిపేట: సంపూర్ణ ఆరోగ్యానికి అద్భుతంగా ఉపయోగ పడే యోగాను జీవితంలో భాగం చేసుకోవాలని, యోగ సాధన చేద్దాం ఆరోగ్య సిద్దిపేట ను నిర్మిద్దామని మున్సిపల్ మాజీ చైర్మన్ రాజనర్సు అన్నారు. 22 వార్డ్ హరిప్రియ నగర్ శ్రీ చైతన్య టెక్నో స్కూల్ లో ఆనంద యోగ హ్యాపీనెస్ ప్రోగ్రామ్ ఉచిత యోగ శిక్షణ శిబిరంను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్య సిద్దిపేట లక్ష్యంగా మనమందరం సహకరించాలన్నారు. ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని మంచి సంకల్పంతో మంత్రి హరీశ్ రావు ఆదేశాలతో సిద్దిపేటలోని ప్రతి వార్డులో ఈ యోగా శిబిరాలు నిర్వహిస్తాము అని అన్నారు. వ్యాస మహర్షి యోగా సొసైటీ, సిద్దిపేట జిల్లా యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్ సౌజన్యం అందిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో 22 వ వార్డ్ కౌన్సిలర్ ఎడ్ల అరవింద్ రెడ్డి, బి ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షులు కొండం సంపత్ రెడ్డి , వ్యాస మహర్షి యోగా సొసైటీ అధ్యక్షులు నిమ్మ శ్రీనివాస్ రెడ్డి , సిద్దిపేట జిల్లా యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు తోట అశోక్, గౌరవ అధ్యక్షులు కొమురవెల్లి అంజయ్య, యోగా శిక్షకులు, రాష్ట్ర యోగ అధ్యయన పరిషత్ సభ్యులు తోట సతీష్, పన్యాల శ్రీనివాస్ రెడ్డి , శ్రీ చైతన్య టెక్నో స్కూల్ ప్రిన్సిపల్ ఎజాజ్ అలీ, యోగ అసోసియేషన్ సభ్యులు లింగమూర్తి పాల్గొన్నారు.

నాడు కాలుష్యం.. నేడు స్వచ్ఛమైన జలం

- ప్రతీ ఇంటికి తాగునీటిని అందించిన ఘనత కేసీఆర్‌దే
- రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు
- పటాన్‌చెరులో పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు
- పటాన్‌చెరు అభివృద్ధికి ప్రతీకగా నిలుస్తుందంటూ.. ఎమ్మెల్యే జీఎంఆర్‌పై మంత్రి ప్రశంసలు





నవతెలంగాణ-పటాన్‌చెరు

ఒకనాడు కాలుష్య జలాలతో పటాన్‌చెరు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే వారని.. కానీ నేడు సీఎం కేసీఆర్ నాయ కత్వంలో ప్రతీ ఇంటికి స్వచ్ఛమైన జలాలను అందిస్తున్నామని రాష్ట్ర ఆర్థిక వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. సోమవారం పటాన్‌చెరు డివిజన్ పరిధిలో మూడు కోట్ల 26 లక్షల రూపాయలతో నిర్మించిన ఫ్రీడమ్ పార్క్, 150 అడుగుల జాతీయ జెండా, 2 కోట్ల 40 లక్షల రూపాయలతో నిర్మించిన ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్, ఒక కోటి 50 లక్షల రూపాయలతో నిర్మించిన డీసీసీబీ బ్యాంకు నూతన భవనాలను స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తో కలిసి మంత్రి హరీష్ రావు ప్రారంభించారు. అనంతరం కోటి 50 లక్షల రూపాయలతో నిర్మించ తలపెట్టిన వార్డు కార్యాలయ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఆర్అండ్ బి గెస్ట్ హౌస్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. ఇటీవల సీఎం కేసీఆర్ పటాన్‌చెరులో పర్యటించి వరాల జల్లు కురిపించారని, సుమారు రూ.128 కోట్ల నిధులు మంజూరు చేస్తూ ఆదేశాలు జారీ చేశారని గుర్తు చేశారు. బీరంగూడ నుండి కిష్టారెడ్డిపేట వరకు రూ.75 కోట్లతో 6 కిలోమీటర్ల మేర 100 ఫీట్ల రహదారిని విస్తరించి ప్రజల కలను సాకారం చేశామన్నారు. రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని రాయిసముద్రం చెరువును అతి త్వరలో సుందరీకరణ చేస్తామని తెలిపారు. స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ భూపాల్ రెడ్డి, ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డిల విజ్ఞప్తి మేరకు రామచంద్రాపురంలో గల ప్రభుత్వ గెస్ట్ హౌస్ ను ప్రజలకు అందుబాటులోకి తీసుకు వచ్చేలా కలెక్టర్‌కు ఆదేశాలు జారీ చేస్తున్నామన్నారు. భారతీనగర్ డివిజన్ పరిధిలో బిహెచ్ఇఎల్ రిటైర్డ్ ఉద్యోగులకు పింఛన్ సౌకర్యం కల్పించాలని గత కొంతకాలంగా స్థానిక కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి విజ్ఞప్తి చేస్తున్నారని.. వెంటనే ఇందుకు సంబంధించి ప్రతిపాదనలు తయారు చేయాలని జిల్లా కలెక్టర్ శరత్‌ను ఆదేశించారు. ప్రతీ ఒక్కరి సంక్షేమం అభివద్ధి లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తున్నదన్నారు.

ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి నాయకత్వంలో పటాన్‌చెరు నియోజకవర్గం అభివద్ధికి ప్రతీకగా నిలుస్తున్నదని ఎమ్మెల్యేను ప్రశంసలతో ముంచెత్తారు. సొంత నిధులతో వికలాంగులకు స్కూటీలు అందించడంతోపాటు వందలాది మంది విద్యార్థులకు ఉచిత కానిస్టేబుల్ శిక్షణ అందించిన ఘనత ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కే దక్కిందని అభినందించారు. గత ప్రభుత్వాల హయంలో బూత్ బంగ్లాగా తయారైన ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ను ఆధునికరించాలని ఎమ్మెల్యే కోరిక మేరకు అప్పటి రహదారుల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకి విజ్ఞప్తి చేసి ఆధునిక హంగులతో రెండు కోట్ల 40 లక్షలతో గెస్ట్ హౌస్‌ను పునర్ నిర్మించడం జరిగిందన్నారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు హ్యాట్రిక్ విజయాన్ని అందిస్తే పటాన్‌చెరు వరకు మెట్రో రైలు అందిస్తామని ముఖ్యమంత్రి కేసీఆర్ ఇటీవల ప్రకటించారని గుర్తు చేశారు. దీంతోపాటు స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఇప్పటికే సుల్తాన్పూర్‌లో మెడికల్ డివైస్ పార్క్, శివానగర్ లో ఎల్ఈడి పార్కులు ప్రారంభించామని, త్వరలోనే ఉస్మాన్ నగర్ లో ఐటీ హబ్ ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. ఈ అంశంపై సీఎం కేసీఆర్ ఇప్పటికే ఉత్తర్వులు జారీ చేశారన్నారు. మంత్రి పర్యటన సందర్భంగా ఎమ్మెల్యే ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, కార్యక ర్తలు, అభిమానులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శరత్, మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ, జిల్లా పరిషత్ వైస్ చైర్మెన్ ప్రభాకర్, నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల ఉన్నతాధికారులు, బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

1127 మందికి పోడు భూముల పట్టాలు పంపిణీ

నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్, ఆందోల్ నియోజకవర్గాలకు చెందిన 1127 మంది గిరిజనులు సాగు చేసు కుంటున్న 1808.07 ఎకరాలకు సంబంధించిన పోడు భూముల పట్టాలను మంత్రి హరీశ్‌రావు పంపిణీ చేశారు. ఝరాసంగం మండలంలో 7 గురికి 19 ఎకరాలు, జహీరాబాద్ మండలంలో 213 మందికి 123.57 ఎకరాలు, కోహీర్ మండలంలో 168 మందికి 218.57 ఎకరాలు, మొగుడంపల్లి మండలంలోని 593 మందికి 1392.52 ఎకరాలు, వట్‌పల్లి మండలంలోని 145 మందికి 53.16 ఎకరాలు, చౌటకూర్ మండలంలోని ఒక లబ్ధిదారునికి 1.25 ఎకరాలకు సంబంధించిన పట్టాలు లబ్ధిదారులకు అందజేశారు. పట్టాలతోపాటు యాజమాన్య హక్కు, రైతుబంధు, రైతు బీమా, వారసత్వం హక్కు, ఉచిత విద్యుత్, సబ్సిడీలపై పనిముట్లు, పంట నష్టం, గిరిజనులపై పెట్టిన కేసుల రద్దు, పంట రుణాలు, సొసైటీల్లో అధికారాలు పోడు రైతులకు అంద నున్నట్లు మంత్రి వివరించారు. గత ప్రభుత్వాలు పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని ఏనాడు ఆలోచించ లేదన్నారు. తెలంగాణ ప్రభుత్వం విద్య ఉద్యోగాల్లో గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్ కల్పించారని అన్నారు. సేవాలాల్ జయంతిని తెలం గాణ ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తూ గిరిజనుల ఆత్మగౌరవాన్ని నిలబెట్టిందన్నారు.

ఎంపీ బీబీ పాటిల్ మాట్లాడుతూ.. ఎన్నో ఏండ్లుగా పోరాటం చేస్తూ, కష్టపడ్డ పోడు భూముల లబ్ధిదారులకు పోడుపట్టాలను తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిందన్నారు. ప్రజల బాధలను తీర్చుతున్న ప్రభుత్వాన్ని మరోసారి దీవించాలని కోరారు. అందోల్ శాసనసభ్యులు చంటి క్రాంతి కిరణ్ మాట్లాడుతూ.. భూములు సాగు చేస్తున్న హక్కులు లేక బాధపడ్డ పోడు లబ్ధిదారులకు భూమి మీద హక్కు కల్పించిన ఘనత సీఎం కేసీఆర్ దేనన్నారు. జహీరాబాద్ శాసనసభ్యులు మాణిక్ రావు మాట్లాడుతూ.. గిరిజనుల ఎన్నో ఏళ్ల పోరాట ఫలితం తెలంగాణ ప్రభుత్వంతో తీరిందన్నారు. పోడు భూములు పొందిన లబ్ధిదారులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ మాట్లాడుతూ.. గిరిజనులకు పోడు భూముల పట్టాలు అందించి ధైర్యంగా వ్యవసాయం చేసుకునే అవకాశం తెలంగాణ ప్రభుత్వం కల్పించిందన్నారు. తరతరాలుగా భూమి సేద్యం చేసుకుంటున్న వారికి అటవీ హక్కుల చట్టం కింద జిల్లాలో 1127 మందికి పోడు భూముల పట్టాలను అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి ముందు జ్యోతి ప్రజ్వలన చేసి, సేవాలాల్ మహారాజ్ అమ్మవారి చిత్రపటాలకు పుష్పాలంకరణ చేసి పూజలు నిర్వహించారు. గిరిజన లబ్ధిదారులు అనంతరం సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రమణ కుమార్, అదనపు కలెక్టర్ వీరారెడ్డి, జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు, అందోలు ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్, హ్యాండ్లూమ్ డెవలప్మెంట్ కార్పొ రేషన్ చైర్మన్ చింతా ప్రభాకర్, డీసీ ఎంఎస్ చైర్మెన్ శివకుమార్, రాష్ట్ర ఆర్థిక సంఘం అధ్యక్షుడు వి.భూపాల్ రెడ్డి, రాష్ట్ర పరిశ్రమల అభివద్ధి సంస్థ చైర్మన్ మహమ్మద్ తన్వీర్, ఆర్డిఓ వెంక రెడ్డి,డిసిసిబి వైస్‌చైర్మెన్ మాణిక్యం, జిల్లా అధికారులు, గిరిజన సంక్షేమ అధికారి ఫిరంగి, సర్పంచులు, ఎంపీటీసీలు, తదితరులు పాల్గొన్నారు.

కల్లుగీత కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

- సిద్దిపేట జిల్లా కార్యదర్శి బి.అరుణ్‌కుమార్
- కలెక్టరేట్ ఎదుట భారీ ప్రదర్శన, ధర్నా



నవతెలంగాణ-సిద్దిపేట కలెక్టరేట్

గీత కార్మికులు న్యాయమైన హక్కుల సాధన కోసం పోరాటాలకు సిద్ధం కావాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం సిద్దిపేట జిల్లా కార్యదర్శి బండకింది అరుణ్ కుమార్ పిలుపునిచ్చారు. సోమవారం కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సిద్దిపేట జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట భారీ ప్రదర్శన, ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా అరుణ్‌కుమార్ మాట్లాడుతూ మునుగోడు ఉప ఎన్నికల సమయంలో మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ రాష్ట్రంలోని కల్లు గీత కార్మికులకు, గౌడ సోదరులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. సభ్యత్వం ఉన్న ప్రతి గీత కార్మికునికి మోటార్ బైకులు, రాష్ట్ర టాడి కార్పొరేషన్ కు నిధులు కేటాయించి రాష్ట్రంలోని గీత కార్మికులందరికీ ఉచితంగా సేఫ్టీ మోకులు అందించాలన్నారు. బీసీ కుల వృత్తిదారులకు ప్రభుత్వం ఇస్తామన్న రూ.లక్ష ఆర్థిక సహాయం గౌడ కులస్తులకు, కల్లుగీత కార్మికులకు వర్తింపజేయాలన్నారు. గీతన్న బీమా, వృత్తిలో ప్రమాదవశాత్తు చెట్టు పైనుంచి కింద పడి మృతి చెందినా, గాయాలైన కార్మికులకు ఇస్తున్న ఎక్స్ గ్రేషియా రూ.10 లక్షలకు పెంచాలన్నారు. మెడికల్ బోర్డు నిబంధనలు తొలగించాలన్నారు. సొసైటీలకు 5 ఎకరాల భూమి కేటాయించాలన్నారు. కల్లుకు మార్కెట్, నీరా, తాటి, ఈత ఉత్పత్తుల పరిశ్రమలకు ప్రభుత్వం రూ.5 వేల కోట్లు బడ్జెట్లో కేటాయించాలన్నారు. ఈ ధర్నాకు దాదాపు 2 వేల మంది కల్లు గీత కార్మికులు దరఖాస్తులు తీసుకొని వచ్చారని తెలిపారు. డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఏవోకు అందజేశారు. కార్యక్రమంలో తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కోహెడ కోమురయ్య గౌడ్, జిల్లా గౌరవాధ్యక్షులు దుద్దేడ మాజీ సర్పంచ్ పెద్దంకుల శ్రీనివాస్ , దాచారం సర్పంచ్ పెంటమిది శ్రీనివాస్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ మేరింద్ల శ్రీనివాస్,హన్మండ్ల కాడి నవీన్,రాష్ట్ర కమిటీ సభ్యులు అనగోని నర్సింహులు, పచ్చిమట్ల రవీందర్, బండి కుమార్,జిల్లా ఉపాధ్యక్షులు పోతుగంటి లింగం,రావుల కమలాకర్, రణం వెంకటేశ్వర్లు, జిల్లా సహాయ కార్యదర్శి కొల సత్తయ్యపల్లిపాటి కనక రాజ్,సర్పంచ్ శ్రీనివాస్, క్రిష్ణ, ఎంపీటీసీ శ్రీనివాస్, పుదరి రవీందర్, మంద శ్రీనివాస్, బండకింది సత్యనారాయణ, తాళ్లపల్లి కనకయ్య,జెగ్గం నర్సింహులు, తాళ్లపల్లి రాజు తెలంగాణ చంద్రం దూలం సత్తయ్య చెన్న సత్తయ్య తాళ్లపల్లి అంజయ్య సార్ శిఖ బాల నరసయ్య తాళ్లపల్లి నర్సింలు పాల్గొన్నారు.

జల సవ్వడులు

- నిండు కుండలా రంగనాయక సాగర్
- నిర్విరామంగా ఎత్తిపోతల ప్రక్రియ
- ఆనందంలో రైతులు





నవ తెలంగాణ - సిద్దిపేట

రంగనాయక సాగరంలో గోదావరి జల సవ్వడులు మొదలయ్యాయి. చిన్నకోడూరు మండలం చంద్లాపూర్ పంప్ హౌస్ లోని మోటారును రైతుల కోరిక, సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు ఇటీవల ప్రారంభించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఇరిగేషన్ అధికార యంత్రాంగం మోటార్లను ఆన్ చేసి నీటి ఎత్తిపోత చేపట్టగా ప్రస్తుతం 3టీఎంసీలతో నిండు కుండలా రంగనాయక సాగరం మారింది. యాసంగి ముందు కూడా రంగనాయక సాగరులో 3 టీఎంసీలు నీళ్లు ఉండటం ఫలితంగా బరువైన పంట పండిన సంగతి తెలిసిందే. ఈ దరిమిలా వర్షాకాలం సీజన్ మొదలైన వానలు కురవకపోయినా సాగుకు ఇబ్బంది తలెత్తకుండా వానాకాలం పంటకు గోదావరి నీళ్ల అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతున్నది. రిజర్వాయరులో నీళ్ల నింపుతుండ టంతో ఈ ప్రాంత రైతులలో సంతోషం వ్యక్తమవుతున్నది. ఇక పంట సాగు చేసుకోవడానికి ఢోకా లేదని రైతులు మురిసి పోతున్నారు. నీటిని ఎత్తిపోయడంతో మరోవైపు పర్యాటకుల తాకిడి పెరిగింది. ఆదివారం నాటికి రంగనాయక సాగరంలో 3 టీఎంసీల నీరు వచ్చి చేరి నిండు కుండలా మారింది. ఇటీవల దశాబ్ది ఉత్సవాలు సైతం రంగనాయక సాగరంలో చేసిన సంగతి విదితమే. కానీ ఇప్పుడు మోటార్లు ఆన్ చేసి రంగనాయక సాగర్ నింపుకోవడం ద్వారా బీడు భూములైన సిద్దిపేట, సిరిసిల్లాకు గోదావరి జలాలు పరవళ్ళు తొక్కాయి. రంగనాయక సాగరం ఆయకట్టు కింద మేజర్, మైనర్ కాల్వలు, కుడి కాలువ ద్వారా చేర్యాల, మద్దూరు, నంగునూరు, సిద్దిపేట అర్బన్, ఎడమ కాలువ ద్వారా చిన్నకోడూర్, నారాయణరావుపేట, సిద్దిపేట రూరల్, రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన ఇల్లంతకుంట, ముస్తాబాద్, తంగళ్లపల్లి మండలంలోని గ్రామాలకు సాగునీరు అందనున్నది. దీంతో ఆయా జిల్లాల పరిధిలోని సిరిసిల్లా, ముస్తాబాద్, హుస్నాబాద్ పరిధిలోని శనిగరం చెరువు, సిద్దిపేట నియోజక వర్గ పరిధి కలుపుకుని లక్షా పది వేల ఎకరాలకు సాగునీరు అందనున్నది.

రంగనాయక సాగర్‌ను పరిశీలించిన మంత్రి

కాంగ్రెస్, బీజేపీ నాయకులూ కాళేశ్వరం నీళ్లను చుడండి. ఇక్కడికి వచ్చి చూస్తే ఎన్ని నీళ్లు ఉన్నాయో తెలుస్తుంది. మోటార్ల నుంచి ఉబికి వస్తున్న గోదావరి జలాలు చూసి సంబురపడ్డ మంత్రి హరీశ్ రావు చేసిన వ్యాఖ్య. ఈ ప్రాంత రైతులు ఓ వైపు విత్తనాలు వేస్తూ నార్లు పోసుకుంటున్నారు. వానలు లేకపోవడంతో రాత్రింబవళ్ళు కాళేశ్వరం మోటార్ల ద్వారా నీళ్లు వచ్చి చేరినయ్. కాళేశ్వరం పూర్తయి నీళు వస్తుంటే బీజేపీ, కాంగ్రెస్ నాయకులకు కన్నీళ్లు వస్తున్నాయని రాష్ట్ర మంత్రి హరీశ్ రావు ప్రతిపక్షాలపై తనదైన శైలిలో స్పందించారు.

జీపీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి









నవతెలంగాణ-కోహెడ

కోహెడ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయ సమీపంలో గ్రామపంచాయితి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని చేస్తున్న సమ్మె ఐదోవ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా సమ్మెలో రాజ్యంపేట గ్రామపంచాయితి కార్మికుడు గంగాధరి మల్లేశం ఇటీవల మృతి చెందగా ఆయన మృతిపట్ల సంతాపం వ్యక్తం చేసి నల్లబ్యాడ్జీలను ధరించి సమ్మెలో పాల్గొన్నారు. అనంతరం మండల అధ్యక్షుడు మెట్టు వెంకటరెడ్డి మాట్లాడుతూ 51వ జీవోను తక్షణమే రద్దు చేయాలని జీవో నెంబర్ 60తోనె సిబ్బంది వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైన ప్రభుత్వం స్పందించి గ్రామపంచాయితి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయితి కార్మికులు తలారి అనిల్‌కుమార్, ఆంజనేయులు, యాదగిరి, మల్లేశం, రాజు, రాజమల్లు, సంపత్, కనకయ్య, వేణు, బిక్షపతి, లక్ష్మి, అంతవ్వ, రాములు, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.


నవ తెలంగాణ - దౌల్తాబాద్: మండల కేంద్రమైన మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో సోమవారం సఫాయి కార్మికుల సమ్మె ఐదవ రోజు కొనసాగించి వంటావార్పు చేశారు. సఫాయి కార్మికుల మండల అధ్యక్షుడు భోటుక రాములు, బ్యాగరి కిషన్, బ్యాగారి లచ్చయ్య, అలువాల రమా, దుర్గి పోచమ్మ, రవి, రాజలింగు నాగరాజు మాందాపూర్ నాగయ్య పాల్గొన్నారు.

నవ తెలంగాణ కొండపాక

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ చేపట్టిన సమ్మెకు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కనక చారి మద్దతు ప్రకటించారు. సోమవారం ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులు కెసిఆర్ పాలనలో వెట్టిచాకిరికి గురి అవుతున్నారన్నారు. పని చేస్తున్న కార్మికులలో బడుగు బలహీన అట్టడుగు వర్గాలకు చెందిన వారే ఎక్కువ మంది ఉన్నారని అన్నారు. ఈ ప్రభుత్వం వీరి పట్ల చిత్తశుద్ధితో వ్యవహరించా లన్నారు. గ్రామపంచాయతీ కార్మికుల వల్ల రాష్ట్రంలో ఉన్న అన్ని గ్రామ పంచాయతీలు పరిశుభ్రంగా ఉంటున్నాయని, పరిశు భ్రతలో మన రాష్ట్రం అనేక అవార్డులు సాధించింది అంటే కార్మికుల ఘనత అన్నారు. కానీ వీరికి ఏమాత్రం గుర్తింపు లేదన్నారు. పెరుగుతున్న నిత్యవసర వస్తువుల కనుగుణంగా ప్రతి గ్రామపంచాయతీ కార్మికునికి వేతనం నెలకు 19వేల రూపాయలకు పెంచాలన్నారు. మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, గ్రామపంచాయతీ కార్మికుల్లో సమస్యలు సాధించుకునేంతవరకు ఈ సమ్మెను కొనసాగించాలని ఎవరి బెదిరింపులకు, బుజ్జగింపులకు కార్మికులంతా తలొగ్గకుండా ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి తటోజు రవీంద్ర చారి మద్దతు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి అమ్ములు బాల్ నర్సయ్య, బర్మ కొమురయ్య, మర్యుక్ పోశయ్య,ఆరుట్ల నర్సింలు, జాలిగామ ప్రభాకర్,భోగి సాయి కుమార్,రవి, నవీన్ లచ్చవ్వ కళవ్వకళ, నర్సింలు, రాజవ్వ, లచ్చవ్వ లక్ష్మి, నాగవ్వ,నరహరి తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ హుస్నాబాద్ రూరల్

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని చేపట్టిన సమ్మె సోమవారం ఐదోవ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ కార్మికుల సమస్యలు పరిష్కారం చేసేవరకు సమ్మె విరమించేది లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల సమస్యల పరిష్కారం చేయకుండా నిర్లక్ష్యం చేయడం సరైనది కాదన్నారు .ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గంగారం దుర్గయ్య మామిడి సంపత్, తాడూరి లక్ష్మి, వెంకటేశం,కాసర్ల సదానందం, నాగరాజు, కార్తీక్ నరసవ్వ, తిరుమల పాల్గొన్నారు.



మంత్రి హరీశ్‌రావును కలిసిన వెంకటేశం గౌడ్

నవతెలంగాణ-జిన్నారం

మండల కేంద్రమైన జిన్నారానికి చెందిన తెలంగాణ ఉద్యమ నేత, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు జిన్నారం వెంకటేశం గౌడ్ సోమవారం పటాన్‌చెరు నియోజకవర్గంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవానికి విచ్చేసిన రాష్ట్ర మంత్రి హరీశ్‌రావును ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి బృందంతో ప్రత్యేకంగా కలిశారు. ఈ సందర్భంగా వెంకటేశం గౌడ్ మంత్రికి పుష్పగుచ్ఛం అందజేయగా.. ఆప్యాయతతో ఆత్మీయంగా మంత్రి పలకరించారు.



బీఆర్ఎస్ అంటేనే కార్యకర్తల పార్టీ

నవతెలంగాణ-జిన్నారం

బీఆర్ఎస్ అంటేనే కార్యకర్తల పార్టీ అని, సీఎం కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్‌తోనే యువతకు బంగారు భవిష్యత్తు ఉంటుందని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. మండల కేంద్రమైన జిన్నారం గ్రామానికి చెందిన చెందిన పలువురు యువకులు సోమవారం సాయంత్రం ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా యువ కులందరికీ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఎమ్మెల్యే సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమా వేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ సంక్షేమ పథకాలతో పాటు పరిపాలన వ్యవస్థలోను యువతకు ప్రభుత్వం పెద్దపీ ట వేస్తోందన్నారు. బీఆర్ఎస్‌లో పని చేసే ప్రతి కార్యకర్తను కుటుంబ సభ్యుల వలె చూసుకోవడంతోపాటు, కష్టనష్టాల్లో అండగా ఉంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కుంచాల ప్రభాకర్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు జిన్నారం వెంకటేష్ గౌడ్, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ రెడ్డి, జిన్నారం ఉపసర్పంచ్ నీలం సంజీవ, పార్టీ మండలాధ్యక్షులు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.





శ్రీనివాస్ రాథోడ్‌ను పరామర్శించిన ఎర్రోళ్ల శ్రీనివాస్

నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ మండల ఉగ్గెళ్ళి మాజీ సర్పంచ్ కిషన్ రాథోడ్ కుమా రుడు శ్రీనివాస్ రాథోడ్ జహీరాబాద్ పట్టణంలో ఆదివారం ఉదయం తమ దుకాణం ముందు ఉన్న కటౌట్లను తొ లగిస్తూ విద్యుత్ ప్రమాదానికి గుర య్యాడు. దీంతో ఆయన్ను హైదరాబాద్ సిటిజన్ హాస్పిటల్‌కు తరలించారు. ఈ విషయం తెల్సుకున్న మౌలిక సదుపాయాల సంస్థ చైర్మెన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ సోమ వారం ఆసుపత్రికి వెళ్లి శ్రీనివాస్ రాథోడ్‌ను పరామర్శించారు. వైద్యులను వివరా లు అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించి త్వరగా కోలుకునే విధంగా చర్యలు చేపట్టాలని వైద్యశాల సిబ్బందిని ఆదేశించారు. ఆయనతోపాటు మాజీ సర్పంచ్ రాముల యాదవ్, కిషన్ రాథోడ్, అంజన్న మానెన్న పాల్గొన్నారు.

రైతుల సంక్షేమానికి ఢిల్లీ వసంత్ కృషి అభినందనీయం

- రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు
- మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన ఢిల్లీ వసంత్

నవతెలంగాణ-జహీరాబాద్

రైతుల సంక్షేమానికి జహీరాబాద్ నుంచి ఢిల్లీ వరకు ఢిల్లీ వసంత్ పాదయాత్ర చేయడం అభినందనీయమని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. బీఆర్ఎస్ చేపడుతున్న రైతు సంక్షేమ కార్యక్రమాలకు వసంత్ ఆకర్షితుడై.. పార్టీలో చేరడం ఎంతో హర్షించదగ్గ విషయమన్నారు. సోమవారం జహీరాబాద్ పట్టణంలోని ఎన్ కన్వెన్షన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వసంత్ బృందాన్ని కండువాలు కప్పి పార్టీలోకి మంత్రి ఆహ్వానించారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ.. జహీరాబాద్‌లో ఇతర పార్టీలకు చెందిన నాయకులు అభ్యర్థులను ఇతర ప్రాంతాల నుంచి వలస తీసుకురావాల్సిందేనన్నారు. టీపీసీసీ నాయకులు వై.నరోత్తం ఇటీవలే ముఖ్యమంత్రి కేసీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారని.. ప్రస్తుతం వసంత్ కూడా చేరడంతో ఇతర పార్టీలకు అభ్యర్థులే కరువయ్యారన్నారు. వసంత్ రైతు సంక్షేమం



కోసం 54 రోజులపాటు 2140 కిలోమీటర్లు (జహీరాబాద్ నుండి ఢిల్లీ వరకు) పాదయాత్ర చేసి నాటి ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకురాగా.. చెరుకు రైతులకు ప్రభుత్వం సబ్సిడీ ప్రకటించిందన్నారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి కేసీఆర్ కూడా రైతు పక్షపాతిగా.. రైతుల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలను చేపడుతున్నారు. రైతులకు తమ ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలతోనే.. నేడు భూముల ధరలకు రెక్కలు వచ్చాయన్నారు. 'ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సైతం నేడు తెలంగాణలో ఒక్క ఎకరా భూమిని విక్రయిస్తే ఆంధ్రాలో 10 ఎకరాలు కొనవచ్చు' అని అన్నారంటే ముఖ్యమంత్రి కేసీఆర్ ఏ విధంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారో ఇట్టే తెలుస్తున్నదన్నారు. జహీరాబాద్ అభివృద్ధికి తాను ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నానన్నారు. మాజీ మంత్రి మహమ్మద్ ఫరీదుద్దీన్ తనయుడు మహమ్మద్ తన్వీర్‌ను కూడా రాష్ట్ర పరిశ్రమల అభివృద్ధి సంస్థ చైర్మెన్‌గా ముఖ్యమంత్రి కేసీఆర్ నియమించారన్నారు. ఆయన కూడా ఎల్లవేళలా జహీరాబాద్ అభివృద్ధి కోసం మాట్లాడుతారన్నారు. డీసీఎంఎస్ చైర్మెన్ శివకుమార్ ఎంపీ బీబీ పాటిల్ సైతం జహీరాబాద్ పై ప్రత్యేక నిధులు పెట్టారన్నారు. సంగమేశ్వర, బసవేశ్వర పథకం ద్వారా జహీరాబాద్‌లో తాగుకు, సాగుకు నీరందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ మహారాష్ట్రలో అడుగుపెట్టిన నాటి నుంచి అక్కడి ప్రభుత్వం, పాలకులు ఏ విధంగా సతమతమవుతున్నారో ఒక్కసారి పరిశీలించాలన్నారు. మహారాష్ట్రలోని పార్టీలన్నీ రైతుల సమస్యలే ఎజెండాగా తీసుకోవాల్సిన పరిస్థితి దాపురించిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆందోల్ శాసన సభ్యులు చంటి క్రాంతి కిరణ్, జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్యరావు, రాష్ట్ర పరిశ్రమల సంస్థ చైర్మెన్ మహమ్మద్ తన్వీర్, డీసీఎంఎస్ చైర్మెన్ శివకుమార్, నాయకులు మోహ న్‌రెడ్డి, బిక్షపతి, ఉద యాకాంత్, నరోత్తం, సాయికుమార్, నారాయణ, సంతోష్, గోవర్ధన్, చింతా ప్రభాకర్, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.



పోచమ్మ తల్లికి ఎమ్మెల్యే జీఎంఆర్ పూజలు

నవతెలంగాణ-జిన్నారం

మండల పరిధిలోని గడ్డపోతారం గ్రామంలో నిర్వహించిన పోచమ్మ తల్లి బోనాల ఉత్సవాల్లో పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి ప్రత్యేకంగా పాల్గొని అమ్మవారికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. అమ్మవారి కరుణా కటాక్షాలతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పులిగిల్ల ప్రకాశం చారి, ఉపసర్పంచ్ మమతా పెంటేష్, స్థానిక ప్రజాప్రతినిధులు, పలువురు వార్డు సభ్యులు, నాయకులు నర్సింగ్ రావు, అగ్రహారం కుమార్, సత్యనారాయణ, స్థానిక యువకులు ప్రదీప్ బృందం పాల్గొన్నారు.

ఎమ్మెల్యే దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు



నవతెలంగాణ-నారాయణఖేడ్

ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి, జయశ్రీ దంపతుల వివాహ వార్షికోత్సవ సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతు నారాయణఖేడ్ శ్రీరామ్ మందిర్ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాగల్ గిద్ద మండల బిఆర్ఎస్ అధ్యక్షులు పండరి, నారాయణఖేడ్ తాలూకా కురుమా సంఘం ఉపాధ్యక్షులు మల్గొండ, లక్ష్మణ్ నాయక్, సల్మాన్, సాయిలు, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

రూ.95 లక్షల మంజూరీ కోసం టీటీడీ చైర్మెన్‌కు వినతి

నవతెలంగాణ-జోగిపేట



ఆందోల్ మండలంలోని కిచెన్‌పల్లి వెంకటేశ్వర స్వామి దేవస్థాన నిర్మాణం కోసం రూ.95 లక్షలు మంజూరు చేయాలని టీటీడీ చైర్మెన్ వైవి.సుబ్బారెడ్డిని కలిసి వినతిపత్రం అందజేసినట్టు జోగిపేట మాజీ మార్కెట్ చైర్మెన్ గంగా జోగినాథ్ తెలిపారు. సోమవారం తిరుపతి వెళ్లి వినతిపత్రం అందజేశారు. టీటీడీ ఈవో ను కూడా కలిసి పెండింగ్ ఉన్న వర్కును తొందరగా పూర్తిచేయాలని చెప్పడం జరిగిందన్నారు. ఇప్పటివరకు టీటీడీ నుంచి రూ .1.25 కోట్లు మంజూరు కాగా, పనులు జరుగుతున్నట్టు తెలిపారు. దాతలు జోగిపేట్ మనసానిపల్లి పర్వయ్య కుటుంబ సభ్యులు రూ.70 లక్షల రూపాయలు ఇప్పటివరకు ఇచ్చారనీ ఆయన గుర్తు చేశారు. ఆయన వెంట తిరుమల వెంకటేశ్వర స్వామి భక్తుడు బి ప్రసాద్ ఉన్నారు.

బోనాల జాతరలో కెఎస్‌జి పూజలు



నవతెలంగాణ-జిన్నారం

మండల పరిధిలోని గడ్డపోతారం గ్రామంలో నిర్వహించిన బోనాల జాతర కార్యక్రమంలో పటాన్చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోట శ్రీనివాస్ గౌడ్ ప్రత్యేకంగా హాజరై అమ్మ వారిని దర్శించుకుని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతీ సంప్ర దాయాలకు ప్రతీకైన బోనాల పండుగ ప్రత్యేకమైనన్నారు. ఈ కార్యక్రమంలో జిన్నారం మండల పరిషత్ అధ్యక్షులు దమ్మ గౌని రవీందర్ గౌడ్, ఉపాధ్యక్షులు గంగు రమేష్ ,బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ రెడ్డి, మండల ప్రెసిడెంట్ వడ్డె క్రిష్ణ,ఎంపీటీసీ జనాభాయి, గ్రామ అధ్యక్షుడు అర్జున్, యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ కుమార్, చంద్రయ్య, సత్తయ్య, వెంకటేష్, రమణ, వై శ్రీనివాస్, సత్యం, సుధాకర్, అర్జున్, ఆంజనేయులు, సందీప్, కరుణాకర్, శ్రీనివాస్, సాయి, కుమార్, రాజు, హరివర్ధన్, సూరజ్ తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీ నూతన చైర్మెన్‌కు శుభాకాంక్షల వెల్లువ

నవతెలంగాణ-కొండాపూర్

సంగారెడ్డి మార్కెట్ కమిటీ చైర్మెన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన చిద్రుప్ప ప్రభు గౌడ్‌కు కొండాపూర్ మండల బీఆర్ఎస్ నాయకులు పుష్ప గుచ్ఛంతో శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పద్మావతి పాండురంగం, మండల అధ్యక్షుడు విఠల్, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి, మల్లేశం గౌడ్, ఎంపీటీసీలు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

సాకారమైన గిరిజనుల కల



నవతెలంగాణ-వట్‌పల్లి

మండలంలోని మంచిర్యాల తాండాతో పాటు మధిర తాండాలైన లక్యా నాయక్, సర్కారు కాంచ, మేడీకుంద, లక్ష్మీదేవి తాండావాసుల కళ నెరవేరింది. గత 20 ఏండ్లకు పైగా భూములు సాగు చేసుకుంటూ జీవనోపాధి పొందుతున్న 145 మంది గిరిజనులకు మంత్రి హరీశ్‌రావు సోమవారం జహీరాబాద్‌లోని ఎస్‌వి ఫంక్షన్ హాల్‌లో పోడు భూముల పట్టాలు అందజేశారు. దీంతో ఆయా తాండావాసులు హర్షం వ్యక్తం చేశారు.

నాణ్యతా లేకుండా సీసీరోడ్లు నిర్మాణ పనులు

నవతెలంగాణ-సదాశివపేట



సదాశివపేట పట్టణంలో చేపట్టిన సీసీరోడ్లు, డ్రయినేజీల నిర్మాణ పనుల్లో నాణ్యతా లేమి స్పష్టంగా కనిపిస్తున్నదని.. ఇష్టారీతిగా నిర్మాణాలు చేపడుతున్న సదరు కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని సీపీఐ(ఎం) సదాశివపేట ఏరియా కార్య దర్శి ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. కనీస ప్రమాణాలు పాటించకుండా ఇష్టానుసారంగా పనులు జరుగుతున్నాయని ఆరోపించారు. సరైన సిమెంట్ వాడకుండా డస్ట్‌తో నిర్మాణం చేపడుతున్నారన్నారు. అస్సలు క్యూరింగ్ కూడా చేయడం లేదన్నారు. యుద్ధ ప్రాతిపదికన నాసిరకం మెటీరి యల్‌తో సీసీరోడ్లు, మురికి కాలువలు నిర్మాణం చేస్తున్నా.. ఇంజ నీరింగ్ విభాగం అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. నాసిరకం పనులు చేపడుతున్న కాం ట్రాక్టర్ పైన చర్యలు తీసుకొని ఇలాంటి పర్యవేక్షణ లేకుండా వారికి సహకరిస్తున్న ఇంజనీర్ పైన తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు. ప్రైవేటు ఏజెన్సీ వారితో కాకుండా ప్రభుత్వ క్వాలిటీ అధికారులతో సీసీ రోడ్లు, మురికి కాలువల పర్యవేక్షణ చేయాలన్నారు. జిల్లా స్థాయి అధికారులు తక్షణమే స్పందించాలని.. లేనియెడల సిపిఎం ఆధ్వర్యంలో ప్రజలను ఐక్యం చేసి ఆందోళన చేస్తామని హెచ్చరించారు.



అప్పుల కుప్పగా తెలంగాణ

నవతెలంగాణ-సదాశివపేట

రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి ఇప్పటివరకు అనేకమైన ఉచిత హామీలిచ్చి రాష్ట్రాన్ని ఐదు లక్షల కోట్ల రూపాయల అప్పుల కుప్పగా మార్చారని తెలంగాణ ప్రజాశక్తి పార్టీ స్టేట్ ప్రెసిడెంట్ కొత్త బస్వారాజ్ పాటిల్ ఆరోపి ంచారు. రాష్ట్రంలో ఉన్న ప్రతి ఒక్కరిపై రెండు లక్షల అప్పు చేసిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి కే దక్కుతుందన్నారు. అడగకపోయినా భారానికి మించి ఉచిత హామీలు ఇచ్చి రాష్ట్రాన్ని కోలుకోలేని విధంగా మార్చారని మండిపడ్డారు. రాష్ట్రంలో ముప్పై లక్షల మంది నిరుద్యోగులు దిక్కు తోచని స్థితిలో రోడ్లపై తిరుగుతుంటే కనీసం వారికి ఉద్యోగాలు కూడా ఇవ్వాలన్న సోయి లేకుండా వందల కోట్లతో ప్రచారాలు, లక్షల కోట్లలో అవినీతి, పనికి మాలిన ఉచిత హామీలిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

తహసీల్దార్ కార్యాలయంలో తలుపులకు వినతి పత్రం



నవతెలంగాణ-వట్‌పల్లి

వట్‌పల్లి తాసిల్దార్ కార్యాలయంలో సిబ్బంది కొరతతో అధికారులకు ఇబ్బంది తప్పడం లేదు. బదిలీపై వెళ్లిన అధికారుల స్థానంలో మరొకరిని నియమించకపోవడంతో.. ఉన్న ఇద్దరు అధికారులు ఇన్చార్జి అదనపు బాధ్యతలతో కార్యాలయ పనులను నెట్టుకొస్తున్నారు. సోమవారం గిరిజనులకు పోడు భూముల పట్టాల పంపిణీతో ఉన్న ఇద్దరు అధికారులు జహీరాబాద్ వెళ్లారు. దీంతో వివిధ పనులపై కార్యాలయానికి వచ్చిన వారు అధికారులెవరూ లేకపోవడంతో తీవ్ర అసహనాన్ని వ్యక్తం చేశారు. కార్యాలయ తలుపులకు వినతిపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు రమేష్ జోషి మాట్లాడుతూ.. గ్రామానికి సంబంధించిన ఒక స్థల వివాదం ఏడాది పాటున పరిష్కరించకుండా నాన్చుతుండడంతో మూడు నెలలుగా కార్యాలయం చుట్టూ తిరుగుతున్నప్పటికీ అధికారుల నుండి సమాధానం రావడం లేదన్నారు. సిబ్బంది కొరతతో పనులు చేయలేకపోతున్నామని చెబుతూ కాలం వెళబుచ్చుతున్నారు తప్పా.. రైతుల పనులను చేయట్లేదన్నారు. అధికారులను బదిలీ చేసిన అధికారులు.. వారి స్థానంలో వేరొకరిని నియమించకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని మండిపడ్డారు. రెండు రోజుల్లో సమస్యలను పరిష్కరించకపోతే జహీరాబాద్ అల్లాదుర్గం రహదారి వట్పల్లి చౌరస్తా అంబేద్కర్ సమీపంలో రహదారి దిగ్బంధం చేసి రోడ్డుమీద బయట ఇస్తామని హెచ్చరించారు. అనంతరం తాసిల్దార్ కార్యాలయ తలుపులకు వినతి పత్రం అందజేశారు.

ప్రత్యామ్నాయ రోగనిరోధకాలపై దృష్టి



నవతెలంగాణ-పటాన్‌చెరు

అంటువ్యాధుల నివారణ కోసం ఉత్పత్తి చేసే రోగనిరోధక ఔషధాల ప్రత్యామ్నాయ ఉత్పత్తి మార్గాలపై దృష్టి సారించాలని మలేసియాలోని యూఐటీఎం మారా సీనియర్ అధ్యాపకుడు డాక్టర్ రవి శేషాల సూచించారు. గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీలో 'రోగనిరోధక శక్తికి మూలాలుగా మొక్కలు: ఔషధ పంపిణీ మార్గాలు' అనే అంశంపై సోమవారం ఆయన అతిథ్య ఉపన్యాసం చేశారు. ఆ విద్యా సంస్థకు గీతం డీమ్డ్ విశ్వవి ద్యాలయంతో ఉన్న అవగాహన ఒప్పందంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. అంటువ్యాధులు, వాటికి కారణ మయ్యే సూక్ష్మజీవుల గురించి డాక్టర్ రవి వివరించారు. సూక్ష్మజీవుల ద్వారా సంక్రమించే వ్యాధులకు రోగనిరోధక శక్తిని కలిగి ఉండడం, దానిని పెంపొందించుకునేందుకు ప్రత్యామ్నాయ వనరులను కలిగి ఉండవలసిన అవసరాన్ని ఆయన నొక్కిచెప్పారు. రోగనిరోధక శక్తిని పెంపొందించడంలో ఔషధ మొక్కల పాత్ర గురించి, దానిపై వారు చేపట్టిన పరిశోధనలను ఆయన వివరించారు. అనంతరం విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు జవాబులిచ్చారు.తొలుత, స్కూల్ ఆఫ్ ఫార్మసీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి.శివకుమార్ అతిథిని స్వాగతించగా, కార్యక్రమ సమన్వయకర్త డాక్టర్ పి.హెన్సు ఆయనను విద్యార్థులకు పరిచయం చేశారు. పలువురు అధ్యాపకులు, విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

రాజకీయ జోక్యం లేకుండా దళితబంధు ఇవ్వాలి

నవతెలంగాణ-సంగారెడ్డి

ఎలాంటి రాజకీయ జోక్యం లేకుండా.. అర్హులైన పేద దళితులందరికీ దళితబంధును ఇవ్వాలని, అర్హులైన వారు దరఖాస్తు చేసుకునే విధంగా విధి విధానాలను ప్రకటించాలని కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు పి.అశోక్ అన్నారు. కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) సంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం జరిగిన ప్రజావాణిలో డీఆర్ఓ నగేష్‌కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ.. ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో దళితులకు రెండో దఫాగా ప్రతి నియోజకవర్గానికి 1100 మంది లబ్దిదారులను గుర్తించి దళిత బంధు ఇస్తావని చెప్పిందని.. కానీ లబ్దిదారుల ప్రక్రియ ఎలా తయారు చేస్తారనే వివరాలు ఇప్పటి వరకు ప్రకటించాలేదన్నారు. దీంతో లబ్ధిదారులు ఎలా దరఖాస్తులు చేసుకోవాలో తెలి యక ఇబ్బందులు పడుతున్నారన్నారు. వెంటనే దరఖాస్తు చేసు



కునే విధానాన్ని ప్రకటించి స్పష్టతను ఇవ్వాలన్నారు. రాజకీయ జోక్యం లేకుండా అర్హులైన పేద దళితులను మొద టి ప్రాధాన్యతగా గుర్తించి దళితబంధు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు శివ కుమార్, జిల్లాకమిటీ సభ్యులు దాసు, ప్రభాకర్ పాల్గొన్నారు.

కల్లుగీత వృత్తిదారులందరికీ లక్ష రూపాయలివ్వాలి

నవతెలంగాణ-సంగారెడ్డి

కల్లుగీత వృత్తిదారులందరికీ లక్ష రూపాయల సాయాన్ని ఇవ్వాలని, మంత్రి కేటీఆర్ ఇచ్చిన హామీలను తప్పక అమలు చేయాలని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఆశన్న గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో సోమవారం ధర్నా చేసి అనంతరం డీఆర్ఓ నగేష్‌కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఆశన్న గౌడ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్ మాట్లాడుతూ.. ప్రభుత్వం బీసీ కార్పొరేషన్ ద్వారా చేతి వృత్తిదారులకు అందిస్తున్న లక్ష రూపాయల ఆర్థిక సాయాన్ని కల్లుగీత వృత్తిదారులందరికీ ఇవ్వాలన్నారు. గౌడ ఆత్మీయ సమ్మేళనంలో గీతా కార్మికులకు బైకులు ఇస్తామని మంత్రి కేటీఆర్ ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. గౌడ నిరుద్యోగ యువకులకు ఓనర్ కం డ్రైవర్ కార్లను సబ్సిడీపై ఇవ్వాలన్నారు. కల్లుగీత ఆర్థిక కార్పొరేషన్‌కు రూ.5000 కోట్ల బడ్జెట్ కేటాయించాలని కోరారు. ప్రతిగ్రామంలో గౌడ కమ్యూనిటీ భవనం నిర్మించాలన్నారు. ఈత తాటి చెట్ల పెంపకం కోసం ప్రతి సొసైటీకి 560 జీవో ప్రకారం 5 ఎకరాల ప్రభుత్వ భూమి ఇవ్వాలని లేనిచో కొనివ్వాలన్నారు. అరులైన గీతా కార్మికు



లందరికీ టీఎఫ్‌టీ లైసెన్సులు, టీసీఎస్ సొసైటీలో సభ్యత్వాలు గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి తమ సమస్యలను పరిష్కరించాలని లేనిచో రాబోయే రోజులలో ఉద్యమాన్ని తీవ్రతం చేసి చలో సెక్రటేరియట్ నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అంజన్న గౌడ్, జిల్లా కమిటీ సభ్యులు సత్యనారాయణ గౌడ్, లక్ష్మీనారాయణ గౌడ్, ప్రతాప్ గౌడ్, నాగరాజు గౌడ్, సంగారెడ్డి మండల అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులు కృష్ణ గౌడ్, ప్రధాన కార్యదర్శి హరీష్ గౌడ్, నాయకులు నరసింహ గౌడ్, యాదయ్య గౌడ్, పరశురామ్ గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, అశోక్ గౌడ్, కుమార్ గౌడ్, మల్లేశం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల ప్రారంభోత్సవంలో చింతా సాయినాథ్



నవతెలంగాణ-సదాశివపేట

మండలంలోని నిజాంపూర్ గ్రామంలో ఎంపీటీసీ నిధుల ద్వారా రూ.4 లక్షల వ్యయంతో నిర్మించ తలపెట్టిన మురికి కాలువల నిర్మాణ పనులను చింతా ప్రభాకర్ తనయుడు, బీఆర్ఎస్ యువ నాయకులు చింతా సాయినాథ్ ఎంపీపీ తొంట యాదమ్మ కృష్ణయ్యతో కలిసి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సాయినాథ్ మాట్లాడుతూ.. నిజాంపూర్ గ్రామ ప్రజలతో తన నాన్నకు ఎంతో అవినాభావా సంబంధం ఉందన్నారు. మురుగునీటితో దోమలు ప్రబలే అవకాశం ఉన్నందున.. ప్రతీ గ్రామంలో మురికి కాలువల నిర్మాణాలకు సీఎం కేసీఆర్ ప్రత్యేక కృషి చేస్తున్నారన్నారు. అందుకు గాను తన ప్రత్యేక నిధుల నుంచి రూ.20 లక్షలు ఇది వరకే మంజూరు చేశారని గుర్తు చేశారు. అంతకుముందు ఎంపీటీసీ మాధవ రెడ్డి సాయినాథ్‌ను ఘనంగా స్వాగతించి శాలువా, పూలమాలతో సత్కరించారు. అనంతరం డీసీఎంఎస్ నుంచి రమేష్‌కు మంజూరైన ఎరువుల షాపు నిర్మాణాన్ని సాయినాథ్ సందర్శించారు. గ్రామ క్రైస్తవులు ఏర్పాటు చేసుకున్న పస్కల పండుగలో పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, సొసైటీ చైర్మెన్ రత్నాకర్, మండల పార్టీ అధ్యక్షులు పెద్ద గొల్ల ఆంజనేయులు, ఉపసర్పంచ్ చాకలి రవి, సొసైటీ డైరెక్టర్ విఠల్ రెడ్డి, మాజీ సర్పంచ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరుణాకర్, గ్రామ పార్టీ అధ్యక్షులు రమేష్, కుమ్మరి నర్సింలు, మాజీ ఎంపీటీసీ రాములు, రాజశేఖర్ రెడ్డి, సత్యనారాయణ, రమేష్, పంచాయతీ వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రేపటి బంద్‌ను జయప్రదం చేయాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

విద్యారంగ సమస్యల పరిష్కారానికి రేపు(బుధవారం) తలపెట్టిన పాఠశాలలు, ఇంటర్ కళాశాలల బంద్‌ను జయప్రదం చేయాలని లెఫ్ట్ స్టూడెంట్స్ యూనియన్ ఎస్ఎఫ్ఐ, పీడీఎస్‌యూ నాయకులు పిలుపునిచ్చారు. స్థానిక ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యాలయంలో సోమవారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నల్లవల్లి రమేష్, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షులు ఎం.సురేష్ మాటాడారు. రాష్ట్రంలో కార్పొరేట్, ప్రయివేట్ ఫీజుల దందా కొనసాగుతున్నప్పటికీ.. వాటి నియంత్రణకు ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. మంత్రుల ఉపసంఘం, తిరుపతిరావు కమిటీ రిపోర్ట్ బహిర్గతం చేయకపోవడం చూస్తే ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా వ్యవరిస్తున్నట్టుగా ఉందని ఆరోపించారు. విద్యాసంవత్సరం ప్రారంభమై నెల రోజులు గడుస్తున్నా యూనిఫామ్స్ ఇవ్వలేదని, కొన్ని టైటిల్స్ పాఠ్యపుస్తకాలు పంపలేదని, చదువులు చెప్పే టీచర్లు లేరని, పారిశుధ్య కార్మికులు లేరని, అనేక సమస్యలతో విద్యాలయాలు కొట్టుమిట్టాడుతున్నాయన్నారు. తాగునీరు, మధ్యాహ్న భోజనం బిల్లుల పెండింగ్, మూత్రశాలలు, సరైన మౌళిక సదుపాయాలు లేక ప్రభుత్వ విద్యారంగం గొల్లుమం టుందన్నారు. మనఊరు-మనబస్తీ - మన బడి నిధులతో గుత్తేదారులు తూతూమంత్రంగా మాత్రమే పనులు చేశారని విమర్శించారు. ఎక్కడా సరిగ్గా పాఠశాలలకు ఉపయోగపడలేదన్నారు. ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం హామీ అందని ద్రాక్షగా మారిందన్నారు. రాష్ట్రంలో నాలుగేండ్ల నుంచి ఫీజు రీయింబర్స్ మెంట్స్, స్కాలర్‌షిప్స్ రూ.5,177 కోట్లు పెండింగులో ఉన్నాయని, వాటిని కనీసం విడుదల చేయడం లేదన్నారు. గురుకులాలు, కేజీబీవీలు, ఇంటర్ కళాశాలలుగా అప్ గ్రేడ్ చేసినవాటికి భవనాలు లేక అరకొర సౌకర్యాలతో అద్దె భవనాల్లో నడుస్తున్నాయని వివరిం చారు. నాణ్యమైన భోజనం లేక ఫుడ్ పాయిజన్ సంఘటనలు జరుగుతున్నా పట్టించుకోవడంలేదన్నారు. రాష్ట్రంలో భారీ సంఖ్యలో టీచర్, లెక్చరర్స్ పోస్టులు ఖాళీలు ఉన్నాయని, వాటిని భర్తీ చేయడం లేదన్నారు. ఒక్క డిఎస్సీ ఇప్పటివరకు వేయలేదని తెలిపారు. అందుకే ఈ సమస్యలను పరిష్కారం చేయాలని రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులను కదిలించి బంద్ నిర్వహిస్తున్నామని ప్రభుత్వం తక్షణమే స్పందించి సమస్యలు పరిష్కారం చేయాలన్నారు. జిల్లాలో బంద్ విజయవంతం చేయాలని విద్యార్థిలోకానికి వామపక్ష విద్యార్థి సంఘాలు పిలుపునిచ్చాయి. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎర్రోళ్ల మహేష్ నాయకులు రజినీకాంత్, పీడీఎస్‌యూ జిల్లా ఉపాధ్యక్షులు గంజి వర్షిత్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

యోగాతో పాటు సరైన ఆహారపు అలవాట్లను అలవర్చుకోవాలి

నవతెలంగాణ-పటాన్‌చెరు

నేటి ఉరుకుల పరుగుల జీవితంలో ప్రతీ ఒక్కరు తమ దినచర్యలో యోగాతో పాటు సరైన ఆహారపు అలవాట్లను అలవర్చుకోవాలని ఫ్యాక్టరీస్ ఆఫ్ డైరెక్టర్ బి.రాజ గోపాల్ రావు అన్నారు. జాతీయ వృత్తి ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం బీరంగూడలోని షిరిడి సాయి కాలనీలో ఏర్పాటు చేసిన ప్రివెంటివ్ మెగా హెల్త్ చెకప్ క్యాంప్‌లో ఎమ్మెస్సెన్ పరిశ్రమ ఉద్యోగులు, కుటుంబ సభ్యులు హెల్త్ క్యాంపును సద్వినియోగం చేసుకున్నారు. ఈ సందర్భంగా మెగా క్యాంపు కు ముఖ్యఅతిథిగా విచ్చేసిన గోపాలరావు మాట్లాడుతూ.. ఆరోగ్యంగా ఉండాలంటే తమ దినచర్య అలవాట్లను మార్చుకోవాలని సూచించారు. బయట తినే ఆహారం హైజెనిక్ గా వుండదని ఇంట్లో వండిన మంచి ఆహారాన్ని భుజించే అలవాటు చేసుకోవాలన్నారు. ఎపిఐ తయారీ హెడ్‌ఎస్ఎస్‌వి సుబ్బారావు



మాట్లాడుతూ.. ఎమ్మెస్సెన్ కుటుంబ సభ్యులకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా ఆరోగ్యంగా ఉండే విధంగా ఎప్పటికప్పుడు హెల్త్ చెకప్ క్యాంపులు నిర్వహించడం జరుగుతుందన్నారు. గ్రూప్ హెచ్ఆర్ హెడ్ పద్మనాభన్, కేఎల్ఎన్ మూర్తి, డాక్టర్ వంశీ కృష్ణన్, డాక్టర్లు ఎమ్మెస్సెన్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

5వ రోజుకు పంచాయతీ కార్మికుల సమ్మె



నవతెలంగాణ-సదాశివపేట

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ పంచాయతీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె సోమవారానికి ఐదో రోజుకు చేరింది. ఈ సం దర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్షులు దశరథ్ మాట్లాడుతూ.. గత ఐదు రోజుల నుంచి రాష్ట్రవ్యాప్తంగా గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్నా.. ప్రభుత్వం పట్టించుకోకపోవడం దుర్మార్గమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ యూనియన్ నాయకులు బుచ్చయ్య, శేఖర్, రామచందర్, నగేష్, ఆనందం, రామకృష్ణ, నర్సింలు, చిట్టమ్మ, రాధమ్మ లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు, ఉపాధ్యాయులకు సన్మానం

నవతెలంగాణ-నారాయణఖేడ్

మనూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న 12 మంది విద్యార్థులు నిర్మల్ జిల్లా బాసర త్రిబుల్ ఐటీలో సీటు సాధించిన సందర్భంగా పీఎస్ఆర్ యువసేన అధ్యక్షులు పోతుల మహిపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు, ఉపాధ్యాయులకు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. మారుమూల ప్రాంతమైన మనూరు మండలానికి చెందిన విద్యార్థులకు త్రిబుల్ ఐటీలో సీటు రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సంద ర్భంగా మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రధానోపాధ్యాయులు నగరం శ్రీనివాస్ బృందం విద్యార్థులకు శిక్షణ ఇస్తూ అత్యధికంగా ఉన్నత శిఖరాల ఎదగడానికి కృషి చేయడాన్ని అభినందించారు. పాఠశాల సిబ్బందికి, ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. ఇలాగే కలిసికట్టుగా ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు కలిసి మండలానికి మరింత పేరు తీసుకురావాలన్నారు. అనంతరం త్రిబుల్ ఐటీలో సిటు సాధించిన విద్యార్థులకు



బహుమతులు ప్రదానం చేసి సన్మానించారు. తక్కువ మార్కులు తెచ్చుకున్న విద్యార్థులకు ప్రోత్సహించి వెనుకబడిన విద్యార్థులు ఇంకా కష్టపడి లక్ష్యం వైపు ముందుకెళ్లాలని ఉపాధ్యాయ బృందం సూచించింది. ఇలాంటి కార్యక్రమం నిర్వహించడం పట్ల పిఎస్ఆర్ యువసేన అధ్యక్షుడు పోతుల మహిపాల్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపింది.ఈ కార్యక్రమంలో స్టాఫ్ యాదగిరి, చంద్రకాంత్, లక్ష్మణ్, మల్లికార్జున్, ధన్‌సింఘ్, సత్యయ్య రాజు, సంగ్రామ్, విజయకుమార్, రామకృష్ణారెడ్డి, చంద్రశేకర్, కిష్టయ్య, శివలింగం, భీంరావు సాంకిబాయి శివశేకర్, విజయలక్ష్మి, శంకర్, బాలకృష్ణ, అంజనేయులు, రాజు, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

గుంతల మయంగా లింగంపల్లి రోడ్డు



నవతెలంగాణ-రేగోడు

లింగంపల్లి నుండి గజ్వాడ గేట్ వరకు రోడ్డు మొత్తం గుంతలు ఏర్పడి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అసలే వర్షాకాలం ప్రారంభం అవడంతో.. ఎక్కడ ఏ ప్రమాదం జరుగుతుందని ప్రాణాలు అరచేతిలో చేతు లో పెట్టుకుని వాహనాలు నడపల్సి వస్తున్నదని వాపోతున్నారు. నిత్యం నారాయణఖేడ్ నుంచి పోచారం, లింగంపల్లి, తాటిపల్లి, గజ్వాడ గేట్ మీదుగా బస్సులు, పెద్ద పెద్ద వాహనాలు జహీరాబాద్ దిక్కు వెళుతుంటాయి. అయితే ఈ రోడ్డు అధ్వానంగా మారి ప్రమాదకరంగా మారడంతో.. ఆ వాహనదారులు భయపడుతున్నారు. అధికారులు తమకేమీ పట్టనట్టు వ్యవరిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రోడ్డుకు మరమ్మతులు చేయించాలని కోరుతున్నారు.

శిఖం భూమి కబ్జా చేస్తే కఠిన చర్యలు



నవతెలంగాణ-వెల్దుర్తి

చెరువుకుంటల శిఖం భూమి కబ్జా చేస్తే కఠిన చర్యలు తప్పవని రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ జయభారత్ రెడ్డి అన్నారు. మండలంలోని చేరిలా గ్రామ శివారులో గల కోనలకుంట శిఖం భూమిని అదే గ్రామానికి చెందిన ఎర్రోళ్ల మల్లయ్య కబ్జా చేసి ట్రాక్టర్‌తో దుక్కిదున్నాడన్న విశ్వసనీయ సమాచారం మేరకు.. ఘటనా స్థలానికి రెవెన్యూ ఇన్స్పెక్టర్ విజయభారత్ రెడ్డి, సర్వేయర్ యాదగిరిలు చేరుకుని పరిశీలించారు. కుంట శిఖములో సర్వేనెంబర్ 826లో 20 గుంటల భూమిని కబ్జా చేసినట్లుగా గుర్తించి అడ్డుకున్నారు. మరోసారి శిఖంలో దుక్కులు దున్నితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

నకిలీ పోలీసుల గుట్టు రట్టు

- పోలీసులమంటూ బెదిరింపులు, దొంగతనాలు
- నలుగుర్ని అరెస్టు చేసిన సదాశివపేట పోలీసులు



నవతెలంగాణ-సదాశివపేట

నకిలీ పోలీసుల గుట్టు రట్టైంది. పోలీసుల మంటూ బెదిరింపులకు పాల్పడుతున్న నలుగురు యువకుల్ని పోలీసులకు అరెస్టు చేశారు. కేసు వివరాల్ని సంగారెడ్డి డీఎస్పీ రవిందర్‌రెడ్డి, సీఐ నవీన్‌కుమార్ విలేకర్ల సమావేశంలో వెల్లడించారు. ఈ సందర్భంగా డీఎస్పీ రవిందర్‌రెడ్డి మాట్లాడుతూ.. సదాశివపేట మండలంలోని సిద్దాపూర్‌కు చెందిన మహ్మద్ కలీమ్ పాషా, సదాశివపేట పట్టణంలోని కృష్ణానగర్ కాలనీకి చెందిన పెద్దగొళ్ల వినోద్, రంగారెడ్డి జిల్లా బోరబండకు చెందిన సయ్యద్ ఇమ్రాన్, మహ్మద్ అబ్దుల్ జాకీర్ నలుగురు కలిసి పోలీసులమంటూ బెదిరిస్తూ పలు నేరాలకు పాల్పడినట్లు తెలిపారు. జహీరాబాద్ మండలంలోని రంజోల్ గ్రామానికి చెందిన బోడిసిపల్లి శ్రీకాంత్ ఇచ్చిన పిర్యాదు మేరకు కేసును విచారించగా నలుగురు వ్యక్తులు పోలీసులమంటూ బెదిరింపులకు పాల్పడడం, దొంగతనాలు చేస్తున్నట్లుగా గుర్తించామన్నారు. ఈ నెల 8వ తేదీన రాత్రి 10.30 గంటల సమయంలో శ్రీకాంత్ తన స్నేహితుడు మానిక్‌తో కలిసి యాక్టివ్ స్కూటీ (ఎంపీ23ఎజే-8735)పై లింగంపల్లి నుంచి రంజోల్‌కు వెళ్తున్నారని తెలిపారు. మార్గమధ్యలో అర్ధరాత్రి (9.7.2023) సదాశివపేట శివారులోని ఎంఆర్‌ఎఫ్ కంపెనీ గేట్ ఎదురుగా జాతీయ రహదారి- 65 రోడ్డుపక్కన ఉన్న సోనీ హోటల్‌కు వెళ్లి టీ తాగారని తెలిపారు. పక్కనే ఉన్న పాన్‌షాప్ వద్ద కూర్చున్నారన్నారు. ఆ సమయంలో ఇద్దరు వ్యక్తులు వారి వద్దకు వచ్చి పాన్‌షాప్ తెరచి ఉందా అని అడుగగా శ్రీకాంత్, తన స్నేహితుడు లేదని చెప్పారన్నారు. దీంతో మేం పోలీసులమని చెప్పి చేతులో ఉన్న పోలీస్ లాఠీ చూపించారని, మరో వ్యక్తిని పోలీస్ సార్ అని చెబుతూ శ్రీకాంత్ వద్ద ఉన్న సెల్‌పోన్, డబ్బుల్ని గుంజుకునేందుకు ప్రయత్నించినట్లు తెలిపారు. అందుకు వారు తమ వద్ద ఉన్న వస్తువులు, డబ్బులు ఇచ్చేందుకు నిరాకరించగా ఆ నలుగురు వ్యక్తులు కలిసి మాణిక్‌ను చంపుతామని బెదిరిస్తూ చేతులతో పిడిగుద్దులు గుద్దుతూ శ్రీకాంత్ వద్ద ఉన్న రూ.2 వేల నగదు, వివో పోన్‌ను గుంజుకుని కార్లో పారిపోయారని తెలిపారు. దీంతో శ్రీకాంత్, మాణిక్‌లు పారిపోతున్న వ్యక్తుల కారును వెంబడించగా ఎపీ11 ఎసీ6662 నెంబర్‌గా గుర్తించి పోలీసులకు పిర్యాదు చేసినట్లు తెలిపారు. అదే విధంగా సిద్దాపూర్‌కు చెందిన ఎండీ నురుల్లా తన ఇంట్లో లేని సమయంలో ఎవరో గుర్తు తెలియని దొంగలు ఈ నెల 7-8 తేదీల మధ్య రాత్రి పూట ఇంటి తాళం పగుల గొట్టి ఇంటిలోని బీరువాలో ఉన్న 4 గ్రామాల చెవికమ్మలు, 1.5 గ్రావుల చెవి రింగులు, గ్రాము ముక్కుపుడకలతో పాటు నగదు రూ.55 వేలు దొంగలించారని తెలిపారు. ఇట్టి విషయం గురించి ఆమె పిర్యాదు చేసిందన్నారు. ఇట్టి దొంగతనం కూడా ఆ నలుగురే చేసినట్లు పేర్కొన్నారు. నింధితుల్ని అరెస్టు చేసి క్రైం నెంబర్ 229/2023యు/సెక్షన్:170,394,419,ఆర్/డబ్ల్యూ 34ఐపీసీ, క్రైం నెంబర్ 228/2023 యు/సెక్షన్ 457,380 ఐపీసీ ప్రకారం కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడిన యువకుడు మృతి


(ఫైల్)

నవతెలంగాణ-నిజాంపేట

ఐదురోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఓ యువకుడు చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో ఆదివారం మధ్యాహ్నం మృతి చెందాడు. వివరాల్లోకి వెళ్తే.. నిజాంపేట మండల పరిధిలోని వెంకటాపూర్ కె.గ్రామానికి చెందిన గైసింగారం రాజు కుమారుడు రాకేష్ (19) శుక్రవారం కామారెడ్డి జిల్లా బిక్నూర్ మండలం బస్వాపూర్ గ్రామం గేట్ సమీపంలో బైకు, కారు యాక్సిడెంట్‌లో తీవ్రంగా గాయపడ్డాడు. అతన్ని వెంటనే కామారెడ్డి గవర్నమెంట్ హాస్పిటల్‌కు తరలించి.. పరిస్థితి విషమించడంతో సికింద్రాబాద్ యశోద హాస్పిటల్‌కి తీసుకెళ్లారు. చికిత్స పొందుతున్న రాకేష్ ఆదివారం మధ్యాహ్నం మృతి చెందాడు. కాగా దయార్ద హృదయంతో మృతుని తల్లిదండ్రులు అవయవదానం చేసి మరో కుటుంబానికి అండగా నిలిచారు. అవయవ దానాన్ని చేసిన మృతునికి హాస్పటల్ సిబ్బంది గౌరవ వందనం చేశారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ యాజమాన్యం, బిఆర్‌ఎస్ నాయకులు, కాశ బోయినదయాకర్ ,మాజీ సర్పంచ్ ధర్మ రెడ్డి, బైండ్ల నందు, రాజేందర్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో గ్రంథాలయ వారోత్సవాలు

నవతెలంగాణ-వెల్దుర్తి

పాఠశాలలో గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకొని సోమవారం కుకునూరు ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో గ్రంథాలయంలోని నవలలు, కథల పుస్తకాలు, విజ్ఞాన పుస్తకాలను పఠనం చేయించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు శేఖర్ మాట్లాడుతూ.. ప్రతీరోజు గ్రంథాలయాన్ని సందర్శించి పుస్తకాలను చదివితే విద్యార్థులు మంచి విజ్ఞానం పొందుతారన్నారు.

కల్లుగీత వృత్తిదారులకు లక్ష రూపాయలు ఇవ్వాలి

నవతెలంగాణ - మెదక్

ప్రభుత్వం గౌడ కులస్తులకు కల్లుగీత కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ సోమవారం మెదక్ కలెక్టర్ కార్యాలయం ఎదుట కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యం లో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మల్లా గౌడ్, లచ్చాగౌడ్ మాట్లాడుతూ.. ప్రభుత్వం బీసీ కార్పొరేషన్ ద్వారా చేతి వృత్తిదారులకు అందిస్తున్న లక్ష రూపాయల ఆర్థిక సాయం కల్లుగీత వృత్తిదారుల ందరికీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. గీతా కార్మికులకు బైకులు ఇస్తామని గౌడ ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి కేటీఆర్ ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి తమ సమస్యలను పరిష్కరించాలని లేనిచో రాబోయే రోజుల్లో ఉద్యమాన్ని తీవ్రతరం చేసి ఛలో సెక్రటేరియట్ నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రాజాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పోడు భూములకు పట్టాల పంపిణీ పట్ల సీఎంకు కృతజ్ఞతలు

నవతెలంగాణ-చేగుంట

చేగుంట ఉమ్మడి మండలం చెట్ల తిమ్మాయిపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో పోడు భూములకు పట్టాలు ఇచ్చినందుకు సోమవారం చెట్ల తిమ్మాయిపల్లి సర్పంచ్ కారంటో డు మోహన్ రాథోడ్ సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నో ఏండ్లుగా భూములను సాగు చేసుకుని జీవనోపాధి పొందుతున్న చెట్ల తిమ్మాయిపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని సుమారు 46 మందికి 60 ఎకరాల భూమికి పట్టాలు అందించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఓలియా నాయక్, నడిమి తాండా సర్పంచ్ స్వాతి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నేడు డయల్ యువర్ డీఎం

నవతెలంగాణ-మెదక్‌టౌన్

మెదక్ డిపో కార్యాలయంలో నేటి ఉదయం 11.00 గంటల నుంచి 12.00 గంటల వరకు 'డయల్ యువర్ డిఎం' కార్యక్రమం నిర్వహించనున్నట్లు మెదక్ ఆర్టీసీ డిపో మేనేజర్ రవిచందర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు, ప్రయాణికులు వారి సూచనలు, సలహాలు నెంబర్ 7780775815కు ఫోన్ ద్వారా తెలియజేయాలన్నారు.

ప్రజావాణి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి

- జిల్లా అదనపు కలెక్టర్ రమేష్
- ప్రజావాణికి 88 దరఖాస్తులు



నవతెలంగాణ-మెదక్

ప్రజా సమస్యల పరిష్కారానికి నిర్వహిస్తున్న ప్రజావాణీ కార్యక్రమానికి వస్తున్న ఆర్జీలను పరిశీలించి వెంటనే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ రమేష్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం మెదక్ కలెక్టరేట్లో జరిగిన ప్రజావాణికి జిల్లా వ్యాప్తంగా 88 దరఖాస్తులు వచ్చాయి. ఇందులో భూ సమస్యలకు సంబంధించినవి, డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సమస్యలు, పోడు భూముల సమస్యలతో పాటు ఇతర సమస్యలు ఉన్నాయి. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రమేష్ మాట్లాడుతూ.. ప్రజావాణికి వచ్చిన ప్రతి దరఖాస్తును స్వీకరించి వాటిని వెంటనే పరిష్కరించే విధంగా అధికారులు కృషి చేయాలని ఆదేశించారు.

ప్రజా వినతులకు పోలీసుల అడ్డంకి..

తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మెదక్ కలెక్టరేట్‌కు తరలివచ్చిన ప్రజలను పోలీసులు ప్రధాన ద్వారం వద్ద అడ్డుకున్నారు. ఆర్జీలను అందించేందుకు కేవలం ఐదుగురికి మాత్రమే అనుమతి ఉందని, మిగతావారు లోపలికి వెళ్లాల్సిన అవసరం లేదని పోలీసులు అడ్డుకోవడంతో ఆర్జీదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. జిల్లా పరిధిలోని మాసాయిపేట, శివంపేట, చెట్ల తిమ్మాయిపల్లి తదితర ప్రాంతాల నుంచి పోడు భూముల పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ పలువురు గిరిజనులు కలెక్టరేట్ కు తరలివచ్చారు. అదేవిధంగా అంగన్వాడీ కార్యకర్తలు తమ హక్కుల సాధన కోసం కలెక్టరేట్ ముట్టడి చేపట్టారు. అయితే పదుల సంఖ్యలో లోనికి ప్రవేశం లేదని కేవలం ఐదుగురు మాత్రమే వెళ్లి సమస్యలను తెలియజేయాలని పోలీసులు తెలియజేశారు. ఈ క్రమంలో కొంత సమయం ఆందోళన వ్యక్తం చేసిన బాధితులు ప్రజావాణి సమయం పూర్తవు తుండటంతో ఐదుగురు చొప్పున వెళ్లి సమస్యలతో కూడిన వినతి పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల జిల్లా అధికారులు కృష్ణమూర్తి, భీమయ్య, సాయిబాబా, రాధాకిషన్, శ్రీనివాస్, నాగరాజు, డాక్టర్ రజనీ, ఆశా కుమా రి, విజయలక్ష్మీ, ఇందిర, లావణ్య, మౌనిక, సంతోషిణి, కలెక్టరేట్ ఏవో యూనుస్, బలరామ్, సిబ్బంది పాల్గొన్నారు.

కదం తొక్కిన అంగన్వాడీలు

- కలెక్టరేట్ ముట్టడి, ధర్నా..
- అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేత



నవతెలంగాణ-మెదక్

తమ హక్కుల సాధన కోసం అంగన్వాడీ కదం తొక్కారు. న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున తరలివచ్చిన అంగన్వాడీ కార్యకర్తలు మెదక్ కలెక్టరేట్‌ను ముట్టడించి ధర్నా నిర్వహించారు. సోమవారం అంగన్వాడీ కోర్కెల దినం సందర్భంగా మెదక్ మార్కెట్ యార్డ్ నుండి కలెక్టరేట్ వరకు ర్యాలీగా వచ్చిన అనంతరం అదనపు కలెక్టర్ రమేష్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ యూనియన్ జిల్లా కార్యదర్శి కె. నర్సమ్మ సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మహేందర్‌రెడ్డి, బస్వరాజు మాట్లాడుతూ.. అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలని, పెరుగుతున్న ధరలకు అనుకూలంగా కనిసవేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఐసీడీఎస్ అనేక మంది పెదప్రజలకు పౌష్టికా హారాన్ని అందిస్తుందని, కానీ చాలిచాలని బడ్జెట్ కేటాయింపులతో ఐసీడీఎస్ నిర్వీర్యం అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అనేక రకాల ప్రభుత్వ పథకాలను గ్రామాల్లో అందిస్తున్న, అంగన్వాడీల కష్టాలను మాత్రం పట్టించుకోకుండా వ్యవహరించడం సిగ్గుచేటని మండిపడ్డారు. అనేక రకాల ఒత్తిడితో అనారోగ్యం చెంది గుండెపోటుతో మరణిస్తున్నట్లు గుర్తుచేశారు. గ్రామాలలో వెట్టిచాకిరి చేస్తున్న కనీసం లేకుండా అధికారులు వేధింపులకు పాల్పడటం సరికాదన్నారు. కార్మికుల సమస్యలు పూర్తిగా పరిష్క ంచాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సీఐటీయూ అధ్వర్య ంలో పెద్ద ఎత్తున్న ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపా ధ్యక్షులు కడారి నాగరాజు, అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షులు అన్నపూర్ణ, అంగన్వాడీ యూనియన్ జిల్లా నాయకులు రాజ్యలక్ష్మి, పద్మ, మేఘమాల, శివలక్ష్మి, భారతి, శివరణి, ధనలక్ష్మి, ఫరీదా, సుమిత్ర, రేణుక, మాధవి, సువర్ణ పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యల పరిష్కారానికి రేపు బంద్‌కు పిలుపు





నవతెలంగాణ-మెదక్‌టౌన్, నర్సాపూర్

ప్రభుత్వ పాఠశాలలో పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్ పంపిణీ చేయాలని అలాగే ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ, లెక్చరర్ల పోస్టులను భర్తీ చేయాలని, పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రేపు(బుధవారం) బంద్‌కు పిలుపునిచ్చినట్టు విద్యార్థి సంఘాల నాయకులు అన్నారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యాలయంలో బంద్ పోస్టర్లు విడుదల చేసి.. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సంతోష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి దినకర్, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు మహేష్, నర్సాపూర్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద కరపత్రాలు విడుదల చేసి ఎస్ఎఫ్ఐ మెదక్ జిల్లా కార్యదర్శి సంతోష్ మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా విద్యాసంస్థలు ప్రారంభమై 25 రోజులు గడుస్తున్నా ఇప్పటి వరకు ప్రభుత్వ పాఠశాలలో పాఠ్యపుస్తకాలను పూర్తిస్థాయిలో పంపిణీ చేయలేదన్నారు. అలాగే రెండు జతల యూనిఫాం అందజేయడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తున్నదన్నారు. పెండింగ్‌లో ఉన్న పాఠ్య పుస్తకాలను తక్షణమే పంపిణీ చేయాలన్నారు. విద్యార్థులకు రెండు జతల యూనిఫాం అందించాలని, ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులు భర్తీ చేయాలని అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అక్షయపాత్ర భోజనాన్ని రద్దుచేసి మధ్యాహ్న భోజనానికి అధిక నిధులు కేటాయించాలని కోరారు. జిల్లాలో ఉన్నా ప్రభుత్వ బడులను మన ఊరు మనబడి పథకం కింద చేర్చి పాఠశాల అన్నిటినీ అభివృద్ధి చేయాలన్నారు. పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలన్నారు. అలాగే ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలన్నారు. కస్తూర్బా గాంధీ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు కిట్స్ పంపిణీ చేయాలన్నారు. పెరిగిన ధరలకు అనుకూలంగా మిస్ కాస్మోటిక్ చార్జీలు పెంచాలన్నారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో స్కావెంజర్లు లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. వెంటనే ప్రభుత్వ పాఠశాలలో స్కావెంజర్లను నియమించాలన్నారు. జిల్లాలో విద్యార్థుల సమస్య పరిష్కరించాలని వామపక్ష విద్యార్థి సంఘాలు జిల్లా వ్యాప్తంగా బంద్‌కు పిలుపునిచ్చారన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి విద్యార్థులకు పూర్తిస్థాయిలో పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్ అందించాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేస్తూ ఛలో హైదరాబాద్ కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. మెదక్‌లో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్, ఉపా ధ్యక్షులు జగన్, జిల్లా సహాయ కార్యదర్శి అజయ్, పీడీఎస్‌యూ నాయకులు రాజు, కమిటీ సభ్యులు అమూల్య, నర్సాపూర్‌లో ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షులు శ్రీకాంత్, నాయకులు విశాల్, అరవింద్, శ్రీను, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

పల్లె పల్లెకు త్రిషమ్మ



నవతెలంగాణ-రేగోడు

'పల్లె పల్లెకు కార్యక్రమం' సందర్భంగా మాజీ డిప్యూటీ సీఎం దామోదర్ రాజనర్సింహ కూతురు త్రిష సోమవారం ఇటిక్యాల గ్రామాన్ని పర్యటించారు. గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి వారి యోగక్షేమాలు వారి ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. మీకు సమస్యలు ఏమైనా ఉన్నాయా, అందరూ బాగున్నారా అని ఇంటింటికి వెళ్లి అడిగి తెలుసు కున్నారు. ఆప్యాయంగా వారిని పలకరించారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ.. సమస్యలు ఉంటే తాను పరి ష్క రించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సరోజన సాయిలు, వైస్ ఎంపీపీ వినీల, పిసిసి సభ్యులు మున్నూరు కిషన్, కో ఆప్షన్ సభ్యుల చోటు బాయ్, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు దిగంబరావ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, కొండాపురం మాజీ సర్పంచ్ సంగమేశ్వర్, ఉపాధ్యక్షులు గున్న సంగ మేశ్వర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఇల్లిటం మల్లేశం, దేవి సింగ్, పిఎసిఎస్ మాజీ చైర్మన్ రావు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ ఉద్యోగులకు ఒకటో తేదీనే వేతనాలివ్వాలి



నవతెలంగాణ-మెదక్

విద్యుత్ ఉద్యోగులకు ప్రతినెలా ఒకటో తేదీన వేతనాలు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఏ.మహేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం సీఐటీయూ మెదక్ జిల్లా కమిటీ ఆధ్వ ర్యంలో విద్యుత్ మెదక్ ఎస్‌ఈ కార్యాలయంలో ఎస్ఏఓకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ.. ఉద్యోగులకు ప్రతి నెల ఒకటో తేదీన వేతనా లు ఇవ్వాలన్నారు. జాప్యం చేయడం వలన ఉద్యోగులు ఈఎం ఐలు, ఇంటి అద్దెలు కట్టలేక మానసిక వేదనకు గురవు తున్న ట్లు తెలిపారు. వేతనాలు జాప్యం వలన మానసిక వేదనతో ఉద్యోగులు ఉద్యోగం చేయలేక ఇబ్బందులు పడు తున్నట్టు తెలిపారు. కాబట్టి ప్రతినెలా ఒకటో తేదీన విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులందరికీ వేతనాలు ఇచ్చే విధ ంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐ టీయూ జిల్లా ఉపాధ్యక్షులు నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

అప్పుల బాధతో యువ రైతు ఆత్మహత్య


(ఫైల్)

నవతెలంగాణ-వెల్దుర్తి

అప్పుల బాధ భరించలేక యువరైతు మృతి ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని చేరిలా పరిసర ప్రాంతంలో ఆదివారం రాత్రి జరిగింది. ఎస్సై మధుసూదన్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన నల్ల దుర్గయ్య(36) వ్యవసాయం చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. అతనికి ఎనిమిది ఏండ్ల లోపు ఉన్న ముగ్గురు కూతుర్లు ఉన్నారు. అయితే దుర్గయ్యకు అప్పుల బాధ ఎక్కువవడంతో.. తీవ్ర మనస్తాపానికి గురై గొర్రెల పాకల వద్ద ఓ చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకు న్నాడు. కాగా మృతుని భార్య లావణ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ-పాపన్నపేట

మండల పరిధిలోని బాచారం గ్రామానికి చెందిన క్యాసగల్ల నాగరాజుగౌడ్ ఆర్థిక ఇబ్బందులతో గత వారం రోజుల క్రితం ఆత్మహత్య చేసుకుని మృతి చెందాడు. ఈ విషయాన్ని మెదక్ జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు బైండ్ల సత్యనారాయణ ముదిరాజ్ ద్వారా తెలుసుకున్న నిజాంపేట జెడ్పీటీసీ సభ్యులు పంజా విజయ్ కుమార్ అడిగిన వెంటనే స్పందించి.. సోమవారం ఉదయం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. నాగరాజు గౌడ్‌కు ముగ్గురు మగ సంతానం కాగా, రెండో కుమారుడు కాళ్ళు చచ్చుబడి పుట్టుకతోనే మంచంపై ఉండటం,గత ఐదు నెలల క్రితం వారు నివసిస్తున్న ఇల్లు విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో పూర్తిగా కాలిపోయింది. దీంతో చలించినపోయిన ఆయన కుటుంబీకులను ఓదార్చి రూ.10,000 ఆర్థిక సాయాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నిరుపేదలను ఆదుకోవాలనే లక్ష్యంతోనే తాను తన ఉద్యోగానికి రాజీనామా చేసి సంఘసేవా కార్యక్రమాల్లో పాల్గొంటున్నట్టు తెలిపారు. మండలంలో ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకు వస్తే తన వంతు సహాయ సహకారాలు అందజేస్తామని వెల్లడించారు. ఈకార్యక్రమంలో మెదక్ జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు బైండ్ల సత్యనారాయణ ముదిరాజ్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు శ్రీరామ్ నరేష్,ఆర్టీఐ జిల్లా కన్వీనర్ నారాయణ, బీజేపీ జిల్లా నాయకులు సుధాకర్, బీజేపీ మండల కార్యదర్శి బి.శ్రీనివాస్ రెడ్డి,ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి వడ్ల బాగేష్,బూత్ అధ్యక్షులు సీతానగరం లంగడి దుర్గయ్య,బీజేపీ సీనియర్ నాయకులు అనీల్ గౌడ్,మండల సీనియర్ నాయకులు నర్సింలు, నిజాం పేట మండల ముదిరాజ్ సంఘం నాయకులు జ్వాల పోచయ్య తదితరులు పాల్గొన్నారు.



ఆర్థిక అక్షరాస్యత క్విజ్ పోటీలలో ప్రథమ స్థానం



- పాములపర్తి విద్యార్థులకు బహుమతులు

నవతెలంగాణ-మర్కుక్: రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత పై 33 జిల్లాలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఆర్థిక అక్షరాస్యత పైన క్విజ్ పోటీలు హైదరాబాద్‌లోని తాజ్ హెూటల్‌లో నిర్వహించారు. ఈ క్విజ్ పోటీలలో సిద్దిపేట జిల్లా తరపున మర్కుక్ మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాములపర్తి పాఠశాల విద్యార్థులు నాగచైతన్య రెడ్డి, కీర్తన పాల్గొని రాష్ట్ర స్థాయిలోనే ప్రథమ స్థానం గెలుపొందారు. గెలుపొందిన విద్యార్థులు నాగచైతన్య రెడ్డి, కీర్తనలకు రూ.20 వేల పారితోషికం, బహుమతులను అందజేశారు. రాష్ట్రం నుండి జోనల్ స్థాయి కి ఎంపికైన పాఠశాల లు ఆగస్టు లో చెన్నై లో జరుగు పోటీలలో పాల్గొననున్నారు.. మర్కుక్ మండల పేరును,పాములపర్తి పాఠశాల పేరును, సిద్దిపేట జిల్లా పేరు రాష్ట్ర స్థాయిలో పేరు తీసుకెచ్చినందుగాను జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్,డీఈవో శ్రీనివాస్ రెడ్డి, ఎంఈవో ఉదయ బాస్కర్ రెడ్డి, లీడ్ బ్యాంకు మేనేజర్ గారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుగుణాకర్, ఉపాధ్యాయులు తిరుపతిరెడ్డి, పద్మ, విద్యార్థులను అభినందించారు. జోనల్ స్థాయిలో విజయం సాధించాలని ఆకాంక్షించారు.

విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి



- 12న విద్యాసంస్థల బందును విజయవంతం చేయండి
- విద్యార్థి సంఘాల ఐక్య కార్యచరణ కమిటీ పిలుపు

నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్

విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 12న తలపెట్టిన పాఠశాల కళాశాల బంద్‌ను విజయవంతం చేయాలని ఏఐఎస్‌బీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంశీధర్ రెడ్డి, ఏఐపీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షులు మన్నే కుమార్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు అరవిందు, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జనార్ధన్, పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి విద్యానాథ్ కోరారు. సోమవారం సిద్దిపేట అర్బన్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని కోరారు. జిల్లాలో బంద్ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రశాంత్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మధు, ఏఐఎస్ బి జిల్లా నాయకులు గడిపే సుజిత్, ముక్క రాజు, ఎర్రోళ్ల అఖిల్, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు సంజీవ్, రంజిత్, సంతోష్ ఏఐపీఎస్ యూ నాయకులు సాయి కుమార్, శివ తదితరులు పాల్గొన్నారు.

చదువు కోసం రూ.50 వేల ఆర్థిక సాయం



నవతెలంగాణ- గజ్వేల్

మండలం ములుగు కేంద్రానికి చెందిన జిల్లా సహకార బ్యాంకు డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి పుట్టినరోజు సందర్భంగా గౌరారం గ్రామానికి చెందిన దేవినూరి అలేఖ్య ఉన్నత చదువుల నిమిత్తం రూ.50 వేల ఆర్థిక సాయం అందించారు. గజ్వేల్ మండలం కొల్గూర్ ఎంపీటీసీ జ్యోతి స్వామి, శ్రీకాంత్ రెడ్డి , భూమ్ రెడ్డి , జైపాల్ రెడ్డి , ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రశంసాపత్రాల అందజేత



నవతెలంగాణ-చేర్యాల

మండల పరిధిలోని వేచరేణి ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడు మంగళగిరి రామచంద్రమూర్తి సంపాదకీయం శిక్షణలో విద్యార్థులతో రాయించిన వేచరేణి వెలుగులు కవిత సంకలనం పుస్తకానికి రాష్ట్రస్థాయి గుర్తింపు ప్రశంసలు చింతోజు బ్రహ్మయ్య బాలల సంస్థ సిరిసిల్ల వారిచే అందించిన ప్రశంసా పత్రాలను సోమవారం పాఠశాలలో సర్పంచ్ ఏనుగుల దుర్గయ్య విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ విద్యార్థి సంపూర్ణ వికాసం ప్రభుత్వ పాఠ శాలలోనే జరుగుతుందని విద్య తో పాటు విద్యేతర విషయాల పట్ల అభిరుచిని, ఆసక్తిని పెంపొందించుకున్నప్పుడే సమగ్ర వ్యక్తిత్వ వికాసం అలవడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు కే వీ ఎస్ రెడ్డి,ఎస్ ఎం సీ చైర్మన్ యాదగిరి,ఉపాధ్యాయులు నరహరి, పరమేశ్వరయ్య, విమాలకర్, పాషా, హరిప్రసాద చారీ, సరస్వతి, సంతోష్ లు పాల్గొన్నారు.

అందుబాటులో విత్తనాలు, ఎరువులు

- మండల వ్యవసాయ అధికారి మల్లేశం



నవతెలంగాణ-మిరు దొడ్డి

రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా మిరుదొడ్డి, అక్బర్ పేట భూంపల్లి మండలంలో ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయ అధికారి మల్లేశం తెలిపారు. మిరుదొడ్డి, అక్బర్పేట బొంపల్లి మండలంలో మూడు రైతు సేవా కేంద్రాలు, 27 ఫెర్టిలైజర్ షాప్‌లలో విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎవరైనా ఎరువులు, విత్తనాలను అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

కొత్త పాస్ పుస్తకాలు పొందిన రైతులు రైతు బీమా చేసుకోవాలి



నవతెలంగాణ-మద్దూరు

కొత్త పాస్ పుస్తకాలు పొందిన రైతులు రైతు బీమా కోసం దరఖాస్తు చేసుకోవాలని మద్దూరు ఏవో బూరెల రామకృష్ణ కోరారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు బీమా పథకానికి సంబంధించి 18 సంవత్సరాల నుండి 60 ఏళ్ల మధ్య వయసుగల రైతులు దీనికి అర్హులు అని ఆయన తెలిపారు. జూన్ 18 వరకు పట్టాదారు పాస్ పుస్తకాలు పొందిన రైతులు మాత్రమే రైతు బీమా దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు.రైతు ఏ కారణం చేతనైనా మరణించిన పది రోజుల్లో నామిని అకౌంట్లో 5 లక్షల రూపాయలు జమవుతాయి అని ఆయన తెలిపారు జూన్ 18 వరకు పొందిన పట్టాదారు పాస్ బుక్ రైతులు మీ దగ్గర ఉన్న ఏఈఓ కు మీ పట్టాదారు పాస్ బుక్ జిరాక్స్ ఆధార్ కార్డు జిరాక్స్ నామిని ఆధార్ కార్డు జిరాక్స్ లకు అందజేయాలని ఆయన కోరారు .ఈ రైతు బీమా ప్రక్రియ ఆగస్టు 5 తేదీ వరకు కొనసాగుతుందన్నారు

మృతుడి కుటుంబానికి బియ్యం అందజేత



నవతెలంగాణ-బెజ్జంకి

మండల పరిధిలోని దాచారం గ్రామానికి చెందిన సన్నపు రాజయ్య(70) ఇటీవల ఆనారోగ్య కారణాలతో మృతి చెందారు. సోమవారం ఎంపీటీసీ కొలిపాక రాజు మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం తనవంతు సహాయంగా మృతుడి కుటుంబానికి 50 కిలోల బియ్యమందజేశారు.గ్రామస్తులు పాల్గొన్నారు.

జీలుగతో అధిక లాభాలు



నవతెలంగాణ-మర్కుక్

రైతులు తమ పొలాలలో జీలుగు విత్తనాల సాగుతో నేల భౌతిక స్థితి (నేల ఆకృతి) మెరుగుపడి, భూమి గుల్లగా మారి నేలలోనికి నీరు ఇంకే గుణం పెరుగుతుందని మర్కుక్ వ్యవసాయాదికారి డా.టి.నాగేందర్ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని పలు గ్రామాలలో జీలుగ సాగు వేసిన రైతుల పంట పోలాలలో క్షేత్రస్థాయి సందర్శన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేలలో సేంద్రియ పదార్థం వేయడం వల్ల సూక్ష్మ జీవులు వృద్ధి చెంది , జీవ రసాయనిక చర్యల వలన నేల సారం పెరగడమే కాక, నేల సంపూర్ణ ఆరోగ్యాన్ని సంతరించుకుని ఉత్పాదకత సామర్థ్యాన్ని పెంచుకుంటుందన్నారు. నేలలో క్లిష్ట (లభ్యం కాని) రూపం లో ఉన్న అనేక పోషకాలను లభ్య రూపం లోకి మారుస్తాయన్నారు. భూమిలో రసాయన ఎరువులు వేసినప్పుడు వాటి లభ్యత పెరగడానికి హరిత ఎరువులు ఉపయోగపడతాయన్నారు, కలుపు మొక్కలు పెరగకుండా నివారిస్తాయన్నారు. చౌడు భూముల పునరుద్ధరణకు ఉపయోగపడతయని,ఎకరానికి 12 నుండి 15 కిలోల విత్తనం అవసరం అని తెలియజేశారు,ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు ,రజినీకాంత్,విష్ణు వర్దన్, రైతులు, తదితరులున్నారు.

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి













- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షురాలు దాసరి కళావతి

నవతెలంగాణ-చేర్యాల

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షురాలు దాసరి కళావతి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తమ సమస్యలు పరిష్కరించాలని పంచాయతీ కార్మికులు మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఎదుట చేస్తున్న నిరవధిక సమ్మె సోమవారం ఐదో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా సమ్మె చేస్తున్న కార్మికులకు దాసరి కళావతి సంఘీభావం తెలిపి మాట్లాడారు.కార్మికులు వెట్టి చాకిరికి గురి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పనికి తగ్గ వేతనం లభించడం లేదని, మల్టీపర్పస్ విధానం వల్ల ఒకే కార్మికుడు అనేక రకాల పనులు నిర్వహించాల్సి వస్తుందని, పనులు నిర్వహిస్తున్న క్రమంలో ప్రమాదాలకు గురి అవుతున్న పరిస్థితి ఉందన్నారు. ఈ ప్రభుత్వం కార్మికుల పట్ల చిత్తశుద్ధితో వ్యవహరించాలని అన్నారు. పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా కార్మికునికి నెల కు రూ.19వేలకు పెంచి ప్రమాద బీమా వర్తింపచేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మిక సంఘం మండల నాయకులు మనోజ్ కుమార్,బిక్షపతి, శంకరయ్య, కరుణాకర్,శ్రీనివాస్, కార్మికులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-దుబ్బాక రూరల్

రాష్ట్ర ప్రభుత్వం జీపి కార్మికుల సమస్యలను పరిష్కరించి జీవో ప్రకారం వారికి వెంటనే న్యాయం చేయాలని సీఐటీయూ మండల నాయకులు ఎండీ సాదిక్ అన్నారు.ఉమ్మడి దుబ్బాక మండల పరిధిలోనీ 30 గ్రామ పంచాయతీల్లో పని చేస్తున్న కార్మికులు సమ్మె 5 రోజు కి చేరింది.ఈ కార్యక్రమానికి సీఐటీయూ మండల నాయకులు ఎండీ. సాధిక్ హాజరై జిపి కార్మికులకు మద్దతు తెలిపారు. ఇటీవల మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలం రాజంపేట గ్రామానికి చెందిన గ్రామపంచాయతీ కార్మికుడు మల్లేశంతో అధికారులు బలవంతంగా విధులు చేయించడంతో విద్యుత్ షాక్‌తో మృతి చెందడం పట్ల వారు నల్ల బ్యాడ్జీలు ధరించి రెండు నిమిషాల పాటు మౌనం పాటించి సంతాపం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్మికులు ప్రశాంత్, శ్రీను,రవి, శ్రీకాంత్, దుర్గవ్వ, ఎల్లవ్వ, బాబాయి, లచ్చవ్వ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-బెజ్జంకి

గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న సిబ్బంది అధికశాతం బడుగుబలహీన వర్గాల ప్రజలేనని, ఎన్నో ఎండ్లుగా నెలకొన్న పంచాయతీ కార్మికుల దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరిచాలని పలుమార్లు మొరపెట్టుకున్నా ప్రభుత్వం ఆదరించడం లేదని గ్రామ పంచాయతీ కార్మికులు ప్రభుత్వ తీరుపై అసహనం వ్యక్తం చేశారు. సోమవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయ అవరణం వద్ద చేపట్టిన నిరవధిక సమ్మె శిబిరం నుండి ప్రధాన రోడ్లపై అంబేద్కర్ విగ్రహం చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. తమ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించడంలో అలసత్వం వహిస్తోందని అంబేద్కర్ విగ్రహనికి గ్రామ పంచాయతీ కార్మికులు వినతిపత్రమందజేశారు. గ్రామ పంచాయతీ కార్మికుల జీవనానికి గుదిబండగా మారిన 51 జీవోను ప్రభుత్వం సవరించి..క్రమబద్ధీకరణ చేయాలని గ్రామ పంచాయతీ కార్మికుల సంక్షేమ సంఘం మండలాధ్యక్షుడు బోనగిరి లక్ష్మన్ డిమాండ్ చేశారు.మండలంలోని అయా గ్రామాల గ్రామ పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నంగునూరు

గ్రామ పంచాయతీలో పని చేస్తున్న ఉద్యోగ, కార్మికుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని, వారికి కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని జేఏసీ జిల్లా నాయకురాలు దేవులపల్లి బాల్ నర్సవ్వ చేశారు. సోమవారం నంగునూరు ఎంపీడీవో కార్యాలయం ముందు గ్రామపంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె ఐదో రోజుకు చేరుకుంది. సమస్యలు పరిష్కరించడం లేదని నిరసిస్తూ వంటావార్పు, కోలాటం, బతుకమ్మ ఆటలు ఆడారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికుల యూనియన్ జిల్లా నాయకులు దేవులపల్లి రాజమౌళి, మండల అధ్యక్షుడు దేవులపల్లి మల్లయ్య, మండల కార్యదర్శి చిట్యాల కనకయ్య, మండల ఉపాధ్యక్షుడు నర్సింలు, మండల సహాయ కార్యదర్శి కలవ్వ, బాలయ్య, వెంకన్న, పిల్లి రవి, మండలంలోని జీపీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ- దుబ్బాక

గ్రామపంచాయతీ కార్మికులకు "జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు పెంచాలని అలాగే మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి సింగిరెడ్డి చంద్రారెడ్డి డిమాండ్ చేశారు. దుబ్బాక పురపాలిక కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఎదుట ఉమ్మడి దుబ్బాక మండల గ్రామ పంచాయతీల కార్మికులు చేస్తున్న సమ్మె సోమవారంతో ఐదో రోజుకు చేరింది. సిఐటియు నాయకులు సాధిక్,పంచాయతీ కార్మికులు ప్రశాంత్, శ్రీను, రవి, శ్రీకాంత్, దుర్గవ్వ, ఎల్లమ్మ బాబాయి, లచ్చవ్వ పలువురు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మిరు దొడ్డి

గ్రామ పంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేసి ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ను కేటాయించాలని సీఐటీయూ మండల కార్యదర్శి మద్దెల అంజయ్య, డీఎస్పీ జిల్లా కార్యదర్శి లక్ష్మణ్ మండల కార్యదర్శి రవి అన్నారు. సోమవారం మిరుదొడ్డి మండల కేంద్రంలో పంచాయతీ కార్మికులు 4వ రోజు సమ్మె కొనసాగించారు. ధర్మసమాజ్ పార్టీ నాయకులు సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో వినోద్, మహేష్, నర్సింలు, పరుశరాములు మైసయ్య ,రాజయ్య లక్ష్మీ దుర్గవ్వ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

ఐసీడీఎస్‌కు బడ్జెట్ పెంచాలి

- నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలి
- నల్ల చీరలతో కలెక్టర్ కార్యాలయం ఎదుట అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ నిరసన
- ఏవో అబ్దుల్ రెహమాన్‌కు వినతిపత్రం సమర్పించిన అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్



నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్

ఐసీడీఎస్ పరిరక్షణకు కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో అధిక నిధులు కేటాయించి నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి గోపాలస్వామి, అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి పద్మ అన్నారు. రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సోమవారం సిద్దిపేట కలెక్టర్ కార్యాలయం ఎదుట అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ సీఐటీయూ ఆధ్వర్యంలో నల్ల చీరలు, నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలో ఏవో అబ్దుల్ రెహమాన్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ పెరిగిన ధరలకు అనుగుణంగా అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ వేతనాలు పెంచాలని అంగన్వాడీ ఉద్యోగులకు టీఏ,డీఏలు నిర్ణీత సమయంలో చెల్లించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం కూడా అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని అన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఇన్ని సంవత్సరాలు గడుస్తున్నా ఖాళీగా ఉన్న అంగన్వాడీ పోస్టులను భర్తీ చేయకుండా నిర్లక్ష్యంగా ఉన్నారని అన్నారు. ఇటు కనీస వేతనాలు అందక సంక్షేమ పథకాలు అమలు కాకా రాష్ట్రంలో అంగన్వాడి ఉద్యోగులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని అన్నారు అంగన్వాడీ ఉద్యోగస్తులపై అధికార వేధింపులు కూడా మానుకోవాలని డిమాండ్ చేశారు. కలెక్టర్ కార్యాలయంలోకి చొచ్చుకుపోవడానికి ప్రయత్నించిన అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ సంఘం నాయకులను పోలీసులు అడ్డుకున్నారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి రవికుమార్, యూనియన్ జిల్లా అధ్యక్షులు శారద, అంగన్వాడీ టీచర్స్ లక్ష్మి, విజయ, మల్లీశ్వరి, స్వరూప, రాణి, మంజుల, కవిత, ప్రేమలత, భూలక్ష్మి, రమ, స్వప్న, లత, సరోజన,, మాధవి, వసంత పాల్గొన్నారు.

నిరుపేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలి

- సీపీఐ(ఎం) సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి



నవతెలంగాణ-మద్దూరు

ఇండ్లు లేని నిరుపేదలకు ప్రభుత్వం ఇండ్ల స్థలాలతో పాటు ఇండ్లు నిర్మించి వెంటనే ఇవ్వాలని సీపీఐ(ఎం) సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మద్దూరులో మండల కమిటీ సమావేశం ఎండి షఫీ అహ్మద్ అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ ఇప్పటివరకు పేదలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు, గ్రామాలలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు, కొన్ని గ్రామాలలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మాణం చేసిన వాటిని లబ్ధిదారులకు అందజేయడం లేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం కేసీఆర్ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించడంలో విఫలం కావడంతో ఖాళీ స్థలాలు ఉన్నవారికి మూడు లక్షలు గృహలక్ష్మి పేరుతో మంజూరు చేస్తామని ప్రకటనలు చేసి సంవత్సరాలు గడుస్తున్నా నిధులు మంజూరు చేయడం లేదని మండిపడ్డారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఇండ్లు లేని నిరుపేదలకు ఇండ్ల స్థలాలతో పాటు ఐదు లక్షల రూపాయల నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా రాస్తారోకోలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఆలేటి యాదగిరి, మండల కమిటీ సభ్యులు బేజాడి మల్లారెడ్డి, సుంకోజు ప్రశాంత్, జక్కుల ఎల్లయ్య, నారదాసు కనకయ్య, తదితరులు పాల్గొన్నారు.

లక్ష మెజార్టీలో 60 వేలు రిగ్గింగ్ ఓట్లే

- మంత్రి హరీశ్‌రావు ఈడీ మెట్లు ఎక్కక తప్పదు
- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నాయిని నరోత్తంరెడ్డి


నవతెలంగాణ - సిద్దిపేట

మంత్రి హరీశ్‌రావుకు వచ్చిన లక్ష ఓట్ల మెజార్టీలో 60 వేల ఓట్లు రిగ్గింగ్ ద్వారానే పడతాయని, పోలీసులు, స్థానిక ఉద్యోగులను అడ్డం పెట్టుకొని పోలింగ్ బూత్‌లను క్యాప్చర్ చేస్తారని, హరీశ్‌రావు నీతిపరుడు అయితే కేంద్ర ఎన్నికల సంఘానికి కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, సీఆర్‌పీఎఫ్ బలగాలతో నియోజకవర్గంలో ఎన్నికలు నిర్వహించే విధంగా ఉత్తరం రాయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నాయిని నరోత్తంరెడ్డి కోరారు. సోమవారం ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతిపక్షాలు, ప్రతిపక్ష నాయకులు బలపడుతుంటే పోలీసులతో బలవంతంగా కేసులు పెట్టిస్తారని అన్నారు. మంత్రి హరీశ్ రావు, బినామీల లీలలు ఆధారాలు దర్యాప్తు సంస్థలకు అప్పగించినట్లు తెలిపారు. త్వరలోనే మంత్రి ఈడి మెట్లు ఎక్కుతారని అన్నారు. సిద్దిపేట నియోజక వర్గంలో రూ.10వేల కోట్ల రియల్ ఎస్టేట్ వ్యాపారం మంత్రి బినామీల పేరిట కొనసాగుతుందన్నారు. రూ.300 కోట్లతో కోమటి చెరువును సుంధరీకరించినట్లు గొప్పలు చెబుతున్న మంత్రి, ఎంత మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు వచ్చాయో ప్రజలు తెలపాలన్నారు. అక్కడికి వచ్చే వారి టికెట్టు రూపంలో డబ్బులు తీసుకుంటున్నారని అన్నారు. నియోజక వర్గ పరిధిలోని ప్రతి గ్రామ నిరుద్యోగ యువత తో ఉద్యమానికి శ్రీకారం చుడతానని స్పష్టం చేశారు. రంగనాయక సాగర్ పర్యటక ప్రాజెక్టా..సాగునీటి ప్రాజెక్టా అర్థం కావడం లేదని, గ్రామాలల్లో రైతులను అడిగితే..ప్రాజెక్టు నిర్మాణం తర్వత సాగు విస్తీర్ణం పెరిగిందా, తగ్గిందా అన్న విషయం తెల్చిచెబుతారన్నారు. మంత్రి విలన్ రూపంలో ఉన్న హీరో అని అన్నారు. కరీంనగర్ లో తాను నిర్మాణం చేపట్టిన వాటి నుండి తప్పుకున్న తర్వాత, హుజురాబాద్ ఎన్నికల అనంతరం తనపై మూడు కేసులు పెట్టించారని నేరుగా రాజకీయాలు చేయలేని వ్యక్తి అని అన్నారు. ఈమధ్య నా ఆధ్వర్యంలో నడుస్తున్న ఛానల్ లో ఓ వార్త ప్రసారం చేసినందుకు 15 రోజుల క్రితం నాకు నోటీసులు పంపించాడని అన్నారు. మంత్రి అవినీతి పై హరీశ్ రావు ఫైల్స్ పేరిట ప్రజల ముందు బట్టబయలు చేస్తా అన్నారు. బిజెపి నుండి ఎవరు పోటీ చేసిన ఆయన మెజార్టీ పైనే ప్రచారం చేస్తామని అన్నారు. సమావేశంలో బీజేపీ నాయకులు గుండ్ల జనార్ధన్, బాలకృష్ణ రెడ్డి , గోపినాథ్ రెడ్డి, లింగారెడ్డి, ఉమారాణి, మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కార్మికులకు అండగా కాంగ్రెస్

- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఫిషర్మేన్ కార్యదర్శి గౌటి బాబేష్



నవతెలంగాణ- సిద్దిపేటరూరల్

గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఫిషర్మెన్ కార్యదర్శి గౌటి బాబేష్ అన్నారు. సోమవారం నారాయణరావుపేట మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయం వద్ద కార్మిక జెఏసి ఆధ్వర్యంలో చేపట్టిన గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మె 5వ రోజు సమ్మెకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఫిషర్మెన్ కార్యదర్శి గౌటి బాబేష్ సంఘీభావం తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ కార్మికులకు సమస్యల పరిష్కారం దిశగా కాంగ్రెస్ పార్టీ అండగా మద్దతు ఎప్పుడు ఉంటుందని అన్నారు . పంచాయితీ కార్మికులకు అడుగడుగునా వివక్షతే ఎదుర్కొంటున్నారని గ్రామ పంచాయతీ ఉద్యోగ, కార్మికుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికై గ్రామ పంచాయతీ ఉద్యోగ, కార్మిక సంఘాల జె.ఎ.సి. ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్త నిరవధిక సమ్మెకు ప్రజలు, కార్మికవర్గం, ఉద్యోగులు సంఘీభావం తెలియజేసి అండగా నిలబడాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం కార్మిక సమస్యలు పరిష్కారం చేసేంత వరకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. వెంటనే కార్మికుల సమస్యలను పరిష్కారం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమ్మెలో ఉన్న కార్మికులను ప్రజా ప్రతినిధులు, అధికారులు భయభ్రాంతులకు గురి చేసి పనులు చేపిస్తూ వారి హక్కులను కాలరాస్తూన్నారని మండిపడ్డారు. ఇలాంటి దూరాలోచనలు మానుకోవాలని హెచ్చరించారు. లేని పక్షంలో కార్మిక జేఏసీ ఆధ్వర్యంలో ఉద్యమం చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు బింగి యాదగిరి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కరుణాకర్, గ్రామ శాఖ అధ్యక్షులు బిట్ల శ్రీనివాస్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాందరి గౌడ్, రాజుకుమార్ నాయకులు కార్యకర్తలు కార్మికులు పాల్గొన్నారు.

అర్జున్‌పట్లలో పూర్వ విద్యార్థులను సమ్మేళనం

నవతెలంగాణ-మద్దూరు: చేర్యాల మండలంలోని అర్జున పట్ల గ్రామంలో జెడ్పీహెచ్ఎస్‌లో 2002-2003లో చదువుకున్న పూర్వ విద్యార్థులు తమకు విద్య నేర్పిన గురువులను ఘనంగా సన్మానించారు. విద్యార్థులు చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- కోడిగుడ్లకు అదనంగా డబ్బులు చెల్లించాలి
- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షురాలు దాసరి కళావతి



నవతెలంగాణ-చేర్యాల

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షురాలు దాసరి కళావతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రం లోని మానవ వనరుల కేంద్రం వద్ద కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కళావతమాట్లాడుతూ పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించి, కోడిగుడ్లకు అదనంగా డబ్బులు చెల్లించాలని, సరిపడా వంట గ్యాస్ ను సబ్సిడీ ధరలకు అందించాలని డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన కార్మికులను పర్మినెంట్ చేసి కనీస వేతనం రూ.26 వేలు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.గ్రామాల్లో వేలకు వేల రూపాయలు అప్పులు తెచ్చి పాఠశాలల విద్యార్థులకు మధ్యాహ్న భోజన వంట కు ఉపయోగించుతూ బిల్లులు రాక కార్మికులు ఇబ్బందుల పాలవుతున్నారని, ప్రభుత్వం వెంటనే స్పందించి వీరి న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం స్పందించని ఎడల ఈ పోరాటాన్ని అంచలంచలుగా ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కరీం,ఐలయ్య, సరస్వతి, వెంకటవ్వ, మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడిగా మారిన అడిషనల్ కలెక్టర్

- నాంచార్ పల్లి పాఠశాల సందర్శించిన ముజమిల్ ఖాన్
- విద్యార్థులకు పాఠాలు బోధించిన అడిషనల్ కలెక్టర్



నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్

జిల్లా అడిషనల్ కలెక్టర్ ముజమిల్ ఖాన్ విద్యార్థులతో ఇంట్రాక్ట్ అయ్యారు. పాఠాలు చెప్పి ప్రశ్నలు అడిగారు. పాఠశాలల్లో అమలవుతున్న పఠనోత్సవ కార్యక్రమాన్ని సిద్దిపేట అర్బన్ మండలం నాంచార్ పల్లి ప్రాథమికోన్నత పాఠశాలను సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పాఠాలు చెప్పి ఉపాధ్యాయుడుగా మారారు. విద్యార్థులతో పాటు అడిషనల్ కలెక్టర్ కూర్చుని వారితో ముచ్చటించి పాఠం చెప్పి అందులో నుంచి ప్రశ్నలు అడిగి జవాబులు రాబట్టారు. చిన్నారులు చెప్పిన జవాబులకు అడిషనల్ కలెక్టర్ మురిసిపోయాడు. పిల్లలను ఆలోచించే విధంగా కథ చెప్పి కథలోని అంశాలను రాబట్టారు. తెలుగు, ఇంగ్లీషు పాఠాలను చదివించారు. విద్యార్థుల స్థాయిని తెలుసుకొని సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన వెంట సెక్టోరియల్ ఆఫీసర్ భాస్కర్, రూమ్ టు రీడ్ ప్రతినిధి సిహెచ్ రవీందర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పద్మావతి ఉపాధ్యాయులు మల్లికార్జున్ రెడ్డి స్రవంతి దేవరాజు, సుజాత నాగరాజు తదితరులు ఉన్నారు.

రేపు వరంగల్‌లో ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల జాతీయ కార్యవర్గ సమావేశం



నవతెలంగాణ -గజ్వేల్

ఇటీవల వరంగల్ లో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చట్టబద్ధత గూర్చి అధినేత మంద కృష్ణ మాదిగ భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీని కలిసిన నేపథ్యంలో జరుగుతున్న పరిణామాలపై చర్చిస్తామని సిద్దిపేట జిల్లా ఎమ్మార్పీఎస్ కన్వీనర్ కృష్ణ తెలిపారు. సోమవారం విలేకరులతో మాట్లాడుతూ భవిష్యత్ ఉద్యమ కార్యాచరణ మీద చర్చించడం కోసం జూలై 12 వ తేదీన వరంగల్ నగరంలోని అంబేద్కర్ భవన్‌లో అన్ని అనుబంధ సంఘాల జాతీయ కార్యవర్గ సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక,తమిళనాడు, కేరళ, మహారాష్ట్ర ఛత్తీస్ ఘడ్ తో పాటు మిగితా రాష్ట్రాల నుండీ ప్రతినిధులు పాల్గొంటారు. వర్షాకాల పార్లమెంటు సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు సాధించుకునే దిశగా అలాగే ఛలో హైదరాబాద్ పేరుతో నిర్వహించ తలపెట్టిన బహిరంగ సభకు లక్షలాది మంది ప్రజల్ని సమీకరించే అంశం మీద ఈ జాతీయ కార్యవర్గ సమావేశంలో చర్చిస్తామన్నారు. జాతీయ కార్యవర్గ సమావేశంలో ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ పాల్గొంటున్నట్లు చెప్పారు. జూలై 12 న వరంగల్ నగరానికి అన్ని అనుబంధ సంఘాల ప్రతినిధులతో పాటు మాదిగ మేధావులు, ఉద్యోగులు, విద్యార్థులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు.

జర్నలిస్టుల హక్కుల సాధన కోసం ఐక్యం కావాలి

- గౌడ జర్నలిస్టు నూతన కార్యవర్గం ఏర్పాటు
- నియోజకవర్గ స్థాయి గౌడ జర్నలిస్టుల సంఘం ఎన్నిక



నవతెలంగాణ సిద్దిపేట అర్బన్

జర్నలిస్టుల హక్కుల సాధన కోసం ఐక్యం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని నియోజకవర్గ స్థాయి గౌడ జర్నలిస్ట్ సంఘం అధ్యక్షులు మరుపల్లి స్వామి గౌడ్ అన్నారు. సోమవారం గౌడ జర్నలిస్ట్ సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు స్వామి గౌడ్ మాట్లాడుతూ జర్నలిస్టుల హక్కులను కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సంఘం నూతన అధ్యక్షునిగా మరుపల్లి స్వామి గౌడ్(ప్రజా పక్షం), గౌరవ అధ్యక్షులుగా వడ్లకొండ శ్రీనివాస్ గౌడ్ (జన జాగృతి), ఉపాధ్యక్షులుగా జి సాయి గౌడ్ (ఎన్టీవీ) ,జె నరేష్ గౌడ్ (ఎస్ఎస్సి), ప్రధాన కార్యదర్శిగా అంబటి యాదగిరి గౌడ్ (హెచ్ఎంటీవీ), జాయింట్ సెక్రటరీగా గిరిబాబు గౌడ్ (ఏబీఎన్), కోశాధికారిగా సిహెచ్ నరేష్ (ఎస్ఎస్సి), ఆర్గనైజింగ్ సెక్రటరీగా బి శ్రీనివాస్(అవని), సలహా దారులుగా మహేందర్ గౌడ్ (ఆంధ్రజ్యోతి), కార్యవర్గ సభ్యులుగా అశోక్ (రాజ్ న్యూస్) సతీష్ (సాక్షి) ఎం శ్రీనివాస్ (అవని) పరుశరాములు గౌడ్, రజనీకాంత్ గౌడ్ ,నర్సింలు గౌడ్, రాకేష్ గౌడ్ పాల్గొన్నారు

రేపు విద్యా సంస్థల బంద్



నవతెలంగాణ-నంగునూరు

12న రాష్ట్రవ్యాప్త విద్యా సంస్థల బంద్ జయప్రదం చేయాలని బీడీఎస్ఎఫ్ నాయకులు పిలుపు నిచ్చారు. బహుజన ప్రజాస్వామ్య విద్యార్థి సమాఖ్య సిద్దిపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నంగునూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈనెల 12న నిర్వహించే విద్యాసంస్థల బందును జయప్రదం చేయాలని కోరుతూ విద్యార్థులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు దబ్బెట ఆనంద్ మాట్లాడుతూ పాఠ్యాంశాలలో శాస్త్రీయమైనవి తొలగించి మత భావజాలాన్ని పెంపొందించే విధంగా అంశాలను చేర్చడాన్ని ఖండిస్తూ వాటిని తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ నెల 12వ తేదీన తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యాసంస్థల బందును నిర్వహించడం జరుగుతుందన్నారు .బంద్‌ను జయప్రదం చేయడాని కై అందరూ సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎస్. డేవిడ్, రాజు ,ఉపేందర్ ,మధు, శంకర్ పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థికసహాయం

నవతెలంగాణ-మర్కుక్: మండల కేంద్రమైన మర్కుక్ గ్రామానికి చెందిన మైసీగారి వెంకటేష్ (42) అనారోగ్యం తో బాధపడుతూ సోమవారం తెల్లవారుజామున మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మర్కుక్ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్ ,భాదిత కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5 వేల అర్థిక సాయం అందజేశారు. అనంతరం మర్కుక్ ఎంపీపీ తాండ పాండుగౌడ్ రూ. 5వేలు,మర్కుక్ ఎంపీటీసీ చైతన్య శంకర్ రెడ్డి రూ.5 వేలు అందజేశారు.

చలో కలెక్టరేట్‌కు తరలిన గీత కార్మికులు

నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్

కల్లుగీత కార్మికుల సమస్యలపై కల్లుగీతా కార్మిక సంఘం పిలుపుమేరకు సోమవారం చలో కలెక్టరేట్‌కు గీత కార్మికులు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా కల్లుగీత కార్మిక సంఘం మండల అధ్యక్షులు పచ్చిమట్ల రవీందర్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కల్లుగీత కార్మికులకు ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పూదరి రవీందర్ గౌడ్ బత్తిని మల్లేశం గౌడ్, కోయడ రమేష్ గౌడ్, రాములు గౌడ్ పచ్చిమట్ల, కక్కర్ల సత్యం గౌడ్, గట్టు మల్లేశం గౌడ్, ఇల్లందుల హర్షయ్య గౌడ్, వడ్లకొండ శ్రీనివాస్ గౌడ్, సాంబశివుడు గౌడ్ పాల్గొన్నారు.

ప్రభుత్వ దవాఖానలో పండ్లు పంపిణీ




నవ తెలంగాణ- గజ్వేల్

ఎమ్మెల్సీ యాదవరెడ్డి జన్మదినం సందర్భంగా సోమవారం గజ్వేల్ ప్రభుత్వ దవాఖానలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ శీలసరం ప్రవీణ్ పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎమ్మెల్సీ యాదవరెడ్డి జన్మదినం సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు,నిర్వహించి క్యాసారం లో మొక్కలు నాటి ప్రభుత్వ దవాఖాన లో పండ్లు పంపిణీ చేయడం జరిగింది అని ఎమ్మెల్సీ యాదవరెడ్డి నిండు నూరేళ్ళు ఆనందంగా ఉండాలని భవిష్యత్ లో మరిన్ని ఉన్నత పదవులు స్వీకరించాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్సీ జన్మదిన సందర్భంగా మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, వైస్ చైర్మన్ జకీర్, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్, ఉపేందర్ రెడ్డి, పట్టణ ప్రముఖులు, వైద్యులు, న్యాయవాదులు, మీడియా మిత్రులు, వ్యాపారులు పెద్ద ఎత్తున ఘనంగా సన్మానం చేశారు. కార్యక్రమంలో మహిపాల్ రెడ్డి, పంగ మోహన్ బాబు, కోటే స్వామి, యాదగిరి, సుధాకర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, రాము, శివ, స్వామి, సాగర్ తదితరులు పాల్గొన్నారు

విద్యార్థులకు నోట్ పుస్తకాల పంపిణీ

నవతెలంగాణ-తొగుట

విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేశామని సర్పంచ్ బొడ్డు నర్సింలు తెలిపారు. సోమవారం మండలం లోని చందాపూర్ ప్రాథమికోన్నత పాఠ శాలలో 6,7వ తరగతి విద్యార్థులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యా యులు గరిపల్లి సిద్దేశ్వర్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికుల డిమాండ్లను పరిష్కరించాలి

నవతెలంగాణ-తొగుట

గ్రామ పంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని దళిత బహుజన ఉద్యమ జిల్లా నాయకు లు చందరాజు అన్నారు. సోమవారం మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్మికు లు చేస్తున్న సమ్మె 5 వ రోజుకు మద్దతు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్మికుల మండల అధ్యక్షుడు మస్కురి శంకర్, ఉపాధ్యక్షుడు మల్లేశం,ప్రధాన కార్యదర్శి చిన్నారంగారి నాగరాజు,గ్రామ పంచాయతీ కార్మికులు పాల్గొ న్నారు.

విద్యార్థులకు స్పోర్ట్స్ దుస్తులు అందజేత

నవతెలంగాణ జగదేవపూర్

జగదేవపూర్ మండలం పరిధిలోని వట్టిపల్లి గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గోదాస్ డైరీ ఫార్మ్స్ హరిందర్ యాదవ్ మరియు పాశం శ్రీనివాస్ మరియు పాఠశాల పూర్వ విద్యార్థి తలారి సత్యనారాయణ కలిసి పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు సోమవారం స్పోర్ట్స్ దుస్తులు అందజేశారు. ఈ సందర్భంగా పదవ తరగతిలో ఉత్తీర్ణత సాధించిన మొదటి ర్యాంక్ అనుషకు రూ.10 వేలు, రెండవ ర్యాంకు బ్లెస్సికి రూ.5 వేల ప్రైజ్ మనీ అందజేయడం జరిగింది. పాఠశాలకు అతి తొందరలోనే సీసీ కెమెరాలు మరియు మంచి క్రీడ కిట్టు కూడా స్కూల్ పిల్లలు అందిస్తామని అన్నారు. సర్పంచ్ ఆధ్వర్యంలో దాతలను సన్మానించారు. సర్పంచ్ తాడూరి రజితరాజేందర్ రెడ్డి , ఉప సర్పంచ్ ఎండి. మునీర్ ,గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షులు భూమా విజయ్ కుమార్ , పీఏసీఎస్ డైరెక్టర్ యశ్వంత రెడ్డి, వార్డు సభ్యులు శివా రెడ్డి, తిరుపతి రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు, అమరేందర్ రెడ్డి, బాల్ రెడ్డి , వెంకట్రాంరెడ్డి, వెంకటేష్ ,కనకయ్య, నరసింహులు, ఉప్పలయ్య, సురేష్ , జానీ, నరేందర్ పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-మద్దూరు

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆ సంఘం గౌరవ అధ్యక్షుడు ఆలేటి యాదగిరి అన్నారు ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్మికులు వంటావార్పు కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి ఎండి షఫీ, సిపిఎం నాయకులు జక్కుల ఎల్లయ్య, సుంకోజు ప్రశాంత్, బేజాడి మల్లారెడ్డి, నారదాసు కనకయ్య, గ్రామపంచాయతీ వర్కర్స్ మహేందర్, శేఖర్, వేణు, రాములు ,యాదగిరి ,బాలయ్య కొమురయ్య, ఎల్లయ్య, రఘు, లక్ష్మి, ఎల్లవ్వ, యాదవ్వ, తదితరులు పాల్గొన్నారు

ఉచిత డ్రైవింగ్ లైసెన్స్‌కు దరఖాస్తు చేసుకోవాలి

నవ తెలంగాణ రాయపోల్

దుబ్బాక నియోజకవర్గంలోని 18 సంవత్సరాలు నిండిన యువతి, యువకులకు మెదక్ పార్లమెంట్ సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు కొత్త ప్రభాకర్ రెడ్డి సహకారంతో ఉచిత డ్రైవింగ్ లైసెన్స్, హెల్మెట్ అందజేయడం జరుగుతుందని ఈ అవకాశాన్ని అందరూ వినియోగించుకోవాలని కేపీఆర్ యువసేన అధ్యక్షులు ఉప్పరి రాజు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుబ్బాక నియోజకవర్గ యువతి, యువకులకు రోడ్డు ప్రమాదాల బారిన పడితే ఆసరాగా నిలిచేందుకు వారికి ఒక భరోసాను కల్పించడానికి ఉచితంగా డ్రైవింగ్ లైసెన్స్ తో పాటు హెల్మెట్ కూడా అందజేయడం జరుగుతుందన్నారు. ఈ దరఖాస్తు చేసుకోవడానికి చివరి తేదీ జూలై 13 వ తేదీ సాయంత్రం 4:00 గంటల వరకు దుబ్బాక ఎంపీ క్యాంపు కార్యాలయంలో దరఖాస్తు చేసుకొని ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలన్నారు.

నవతెలంగాణ-నంగునూరు: ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని మాజీ ఎంపీపీ శ్రీకాంత్ రెడ్డి పిలుపు నిచ్చారు. సోమవారం మంత్రి క్యాంపు కార్యాలయంలో నంగునూరు మండలం మైసంపల్లి గ్రామానికి చెందిన దరఖాస్తులు బీఆర్ఎస్ నాయకుల ద్వారా అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతకు ఆర్థిక భారం కాకుండా మంత్రి హరీష్ రావు అర్హులైన యువతి యువకుల కోసం ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ అందించే కార్యక్ర మాన్ని ప్రారంభించారని, ఈ కార్యక్రమాన్ని అర్హులైన అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మైసంపల్లికి చెందిన దరఖాస్తులను బీఆర్ఎస్ నాయకులు నంగునూరు మండలం బీఆర్ఎస్వీ మండల అధ్యక్షుడు గోవిందారం రవి, అప్పల శేఖర్, తేలు రఘు, పిల్లి రాజులు స్వీకరించి మంత్రి క్యాంపు కార్యాలయంలో గోవిందరం రవికి అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నంగునూరు మండలంలో 18 ఏండ్లు పూర్తయిన ప్రతి ఒక్కరూ వాహన లైసెన్స్ కలిగి ఉండాలని ఉద్దేశ్యంతో మంత్రి హరీష్ రావు ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ కార్యక్రమాన్ని ప్రారంభించారని చెప్పారు. ఆధార్, ఓటరు కార్డు, టెన్త్ మెమో, రెండు పాస్ ఫోటోలు అందజేయాలని సూచించారు.

నవ తెలంగాణ దౌల్తాబాద్

మెదక్ పార్లమెంట్ సభ్యులు కొత్త ప్రభాకర్‌రెడ్డి దుబ్బాక నియోజకవర్గం నిరుపేద కుటుంబాల యువతి యువకులకు ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ ని శిబిరాన్ని ప్రారంభించిన విషయం అందరికీ తెలిసిందే ఉమ్మడి మండల మార్కెట్ కమిటీ చైర్మన్ ఇప్ప లక్ష్మీ, మార్కెట్ కమిటీ సచివాలయంలో ఈ ఉచిత లైసెన్సు దరఖాస్తుల శిబిరం ఏర్పాటు చేశారు. ఉమ్మడి మండలంలోని వివిధ గ్రామాల నుండి దరఖాస్తులు అధిక సంఖ్యలో యువకులు చేసుకున్నారు. అదేవిధంగా ఇందుప్రియాల్ గ్రామం నుండి దాదాపు 60 మంది యువకులు దరఖాస్తు పత్రాలు సంబగ యాదగిరి దౌల్తాబాద్ మండల బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గారి ఆధ్వర్యంలో ఇవ్వడం జరిగింది. యాదగిరి మాట్లాడుతూ ఇటువంటి గొప్ప అవకాశాన్ని కల్పించిన ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే ఈ అవకాశాన్ని ప్రతి యువతీ యువకులు సద్వినియం చేసుకోవాలని ఈనెల 13వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పరి రాజు, వివిధ గ్రామాల నుండి వచ్చిన యువకులు పాల్గొన్నారు.

చేర్యాల ప్రాంతంపై వివక్ష తగదు

జేఏసీ కో చైర్మన్ పుర్మ ఆగంరెడ్డి

నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల ప్రాంతంపై ప్రభుత్వం వివక్ష చూపడం తగదని జేఏసీ కో చైర్మన్ పుర్మ ఆగంరెడ్డి అన్నారు. సోమవారం చేర్యాల మండల పరిధిలోని పోతిరెడ్డిపల్లి, పెద్దరాజుపేట గ్రామాలలో ఏర్పాటు చేసిన జేఏసీ సమావేశాలకు హాజరై మాట్లాడారు. పోరాట చరిత్ర కలిగిన ఈ ప్రాంతం ఇప్పటికైనా చేర్యాల రెవెన్యూ డివిజన్ సాధన కోసం అందరూ కలిసికట్టుగా పోరాటం చేసి రెవెన్యూ డివిజన్ కేంద్రంగా, నియోజకవర్గ కేంద్రాన్ని పునరుద్ధరణ కోసం ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జేఏసీ నియోజకవర్గ నాయకుడు అందె అశోక్, మండల నాయకులు కురారం బాల నర్సయ్య, కత్తుల భాస్కర్ రెడ్డి గ్రామస్తులు పాల్గొన్నారు. అనంతరం గ్రామాల కమిటీ లను ఎన్నుకున్నారు. పోతిరెడ్డిపల్లి గ్రామ కన్వీనర్ గా పెంబర్తి కనకయ్య, కో కన్వీనర్లుగా కొండపాక వెంకటేశం, కోట వెంకటస్వామి, సలహాదారులుగా జిల్లా వెంకటేశం, ఎండి వహీద్, యూత్ కన్వీనర్ గా ఉట్ల మహేందర్ రెడ్డి, కో కన్వీనర్లుగా గర్నపల్లి భిక్షపతి, కత్తుల భాస్కర్ రెడ్డి, కొక్కొండ రవీందర్, గర్నపల్లి చంద్రం, ప్రతినిధులుగా మాడబోయిన బాల నర్సు, తుపుడు నాగరాజు, దుబ్బాక బుచ్చయ్య, లింగంపల్లి గౌరయ్య, బోకూరి బాల్ రెడ్డి, ఆగపాక సిద్దయ్య మాడబోయిన వెంకటయ్య, చెలకల కమలాకర్ రెడ్డి, దుబ్బాక బుచ్చయ్య, కత్తుల చంద్రారెడ్డి, చెలకల వెంకటరెడ్డి కత్తుల నరసింహారెడ్డి మాడబోయిన నాగరాజు మొత్తం 23 మందితో కమిటీని ఎన్నుకున్నారు. పెద్ద రాజుపేట గ్రామ జేఏసీ గౌరవ అధ్యక్షులుగా గుండ్రెడ్డి గురువారెడ్డి, కన్వీనర్ గా కొయ్యడ బాలయ్య గౌడ్, కోకన్వీనర్లుగా కొయ్యడ రాములు గౌడ్, గర్నపల్లి నరసింహులు, సలహాదారులుగా కోటగిరి ఎల్లయ్య, బొంగురపు ఆగంరెడ్డి, తాడూరి వెంకట్ గౌడ్, యూత్ కన్వీనర్ గా కొయ్యడ రాజేశ్వర్, కో కన్వీనర్ లుగా కొయ్యడ భాస్కర్, ప్రతినిధులుగా మ్యాకల ఆనందం, అంకని మల్లయ్య, గర్నపల్లి యాదగిరి, కత్తుల శ్రీనివాస్ రెడ్డి, గర్నపల్లి నర్సింహులు, గర్నపల్లి కిష్టయ్య, మాగం బుచ్చి మల్లారెడ్డి, గర్నపల్లి శంకరయ్య, పిట్టల కనకయ్య, మ్యాకల నర్సింహులు, పిట్టల అశోక్, నూనె వెంకట నర్సు, పిట్టల రామస్వామి,నూనె పెంటయ్య, బొల్లే రాజు, నూనె బుచ్చి దాసు, నూనె సత్తయ్య మొత్తం 26 మందితో ఎన్నుకున్నారు.

అల్ఫోర్స్ హై స్కూల్ పాఠశాలలో బోనాల ఉత్సవాలు

నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ పట్టణంలోని అల్ఫోర్స్ హై స్కూల్ పాఠశాలలో సోమవారం బోనాల ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల చైర్మన్ వి నరేందర్ రెడ్డి బోనాల ఉత్సవాలలో పాల్గొని శ్రీ దుర్గా మాత చిత్రపటానికి పూలమాలలు వేసి భక్తిశ్రద్ధలతో



ఉత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ మతాలకతీతంగా అట్టహాసంగా నిర్వహిస్తున్న తెలంగాణ రాష్ట్రంలో శాంతిభద్రతలను పరిరక్షించడమే కాకుండా మతసామరస్యాన్ని పెంపొందించడంలో చాలా కీలకంగా వ్యవహరిస్తుందన్నారు. ఆషాడ మాసం రాగానే రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో బోనాల ఉత్సవాలను అంగరంగ వైభవంగా సపరివార సమేతంగా అందరు పాల్గొని మన దేవతల ఆశీస్సులు పొందుతారని అన్నారు. అనంతరం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులు సాంప్రదాయ దుస్తులలో వేషధారణలు వేశారు . ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

అప్పుల బాధతో రైతు ఆత్మహత్య.

నవతెలంగాణ-తొగుట

అప్పుల బాధతో రైతు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని పెద్దమసాన్ పల్లి మధిర గ్రామం ఇందిరా నగర్ లో చోటుచేసుకుంది.సోమ వారం యెస్ఐ బి.కరుణాకర్ రెడ్డి తెలిపిన కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి.ఇందిరా నగర్ కాలనీ చెందిన నాంచార్ పల్లి రవి (37) ఆదివారం రాత్రి గ్రామ శివారులో రోడ్డు మీద పురుగుల మందు తాగనని తన కుటుంబం సభ్యులకు ఫోన్ చేసి చెప్పాడు.వెంటనే వారు అతనిని సిద్ది పేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.రాత్రి నుండి చికిత్స అందించారు.చికిత్స పొందుతూ మధ్యా హ్నం మృతి చెందాడు.మృతుడు తన ఇంటి నిర్మా ణం కోసం చేసిన అప్పులు రూ.6 లక్షలు కాగా, కుటుంబ పోషణ భారమై తీవ్ర మనస్తాపంతో గుర్తై పురుగుల మందు తాగాడని తెలిపారు. మృతుని తండ్రి పిరియాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారం భించామని యెస్ఐ తెలిపారు. మృతునికి భార్య రేనా, నలుగురు కూతుర్లు ఉన్నారు.

సభకు భారీగా తరలిన ఉపాధ్యాయ దంపతులు

నవ తెలంగాణ - సిద్దిపేట

రాష్ట్ర స్పౌజ్ ఫోరమ్ ఆధ్వర్యంలో విద్యా శాఖలో నిలుపుదలలో ఉన్న ఉపాధ్యాయ దంపతుల బదిలీలు జరపాల్సిందిగా కోరుతూ దంపతుల ఆవేదన సభకు భారీగా జిల్లా ఉపాధ్యాయ దంపతులు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ బదిలీలలో ప్రభుత్వ అలసత్వాన్ని, నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద చేపట్టిన దంపతుల ఆవేదన సభకు జిల్లా నుండి జిల్లా ఫోరమ్ బాధ్యుల అధ్వర్యంలో బాధిత ఉపాధ్యాయ దంపతులు పెద్ద ఎత్తున రెండు బస్సులలో బయలు దేరి వెళ్లారు. కార్యక్రమంలో జిల్లా బాధ్యులు కృష్ణ, బాలస్వామి, ప్రవీణ్, మహేష్, మల్లికార్జున్, నాగరాజు, మమత, సంతోషి, రేణుక, లతో పాటు సుమారు 60 కి పైగా ఉపాధ్యాయ దంపతులు ఉన్నారు.

ఘనంగా జాతీయ మత్స్యకార దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-మర్కుక్

మత్స్యకారులకు ఆర్థికంగా ఎదగడానికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని మత్స్య సహకార సంఘం అధ్యక్షులు శ్రీధర్ అన్నారు. సోమవారం మండలంలోని ఎర్రవల్లి గ్రామంలో జాతీయ మత్స్యకార దినోత్సవ వేడుకలను గ్రామ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం ప్రధాన కార్యదర్శి కుంట సత్యం ముదిరాజ్, ముదిరాజ్ సంఘం నాయకులు కుంట బాలచంద్రం ముదిరాజ్, కుంట శీను ముదిరాజ్, చింతకాయల స్వామి ముదిరాజ్ ,కుంట యాదగిరి ముదిరాజ్ తదితరులున్నారు. .



సాక్షాలున్నా నిర్లక్ష్యం చేస్తున్న యంత్రాంగం

డీబీఎఫ్ రాష్ట్రకార్యదర్శి దాసరి ఏగొండ స్వామి

నవ తెలంగాణ- గజ్వేల్

జగదేవపూర్ మండలం తిమ్మాపూర్ ఘటనలో నిజమైన సాక్షాలున్నప్పటికీ నిందితులపై చర్యలు తీసుకోవడంలో యంత్రాంగం జాప్యం చేయడం బావ్యం కాదని డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి అన్నారు. ఇప్పటికైనా తిమ్మాపూర్ ఘటనపై చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమం లో మం.మైసయ్య,రాజు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీకి జన్మదిన శుభాకాంక్షలు

నవతెలంగాణ-మర్కుక్

ఉమ్మడి మెదక్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ డా.వంటేరు యాదవరెడ్డి జన్మదినం వేడుకలను గజ్వేల్‌లోని స్వగృహంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్సీ జన్మదిన వేడుకలకు మర్కుక్ బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షులు మర్కుక్ కర్ణాకర్ రెడ్డి, సర్పంచుల ఫోరం మర్కుక్ మండలాధ్యక్షులు అప్పాల ప్రవీణ్ కుమార్ లు వేరువేరుగా కలిసి పూల గుచ్ఛాన్ని అందజేసి శాలువాతో సన్మానించారు. ఆత్మకమిటీ డైరెక్టర్ యావగారి సంతోష్ రెడ్డి, బీఆర్ఎస్ యూత్ రాష్ట్ర నాయకులు అలేటి సంతోష్ రెడ్డి, సాయిని మహేష్, చింతల నర్సింలు ఉన్నారు.